

19వ వసంతంలోకి ...

సూర్య

www.suryaa.com

ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం

విజయనగరం

సోమవారం 02-03-2026 పేజీలు: 16


# పద్మనాభుడి తెప్పోత్సవం ఘన వైభవం





2లో

- పద్మనాభంలో తెప్పపై విహరించిన అనంత
- కోనేరు నీటిపై దివ్య దర్శనం, భక్తుల పరవశం
- హంసవాహనంపై స్వామివారి శోభాయాత్ర

# డేటా సెంటర్ల పేరుతో భూ బాగోతం

- తర్లువాడలో "గూగుల్ సెంటర్" ప్రచారం... ధరల దూకుడు
- రూట్ మార్పుతో రాంబిల్లి పేరు ముందుకు... నేతలపై కమిషన్ ఆరోపణలు
- 1.36 లక్షల కోట్ల పెట్టుబడి ప్రచారం
- దేవస్థానం భూములపై చర్చ
- తర్లువాడ నుంచి రాంబిల్లి వరకు... ద్వంద ప్రకటనలు?
- గజం ధరలు రెట్టింపు
- వెయ్యి ఎకరాల భూముల లక్ష్యం?
- ప్రజల్లో ఆగ్రహం



2వ పేజీలో

# వంశధార కాలవ గట్టు కృష్ణార్పణం..!

- విస్తరణ కోసం సేకరించిన భూమి ఆక్రమణ
- మళ్లీ మొదలైన కొత్త నిర్మాణాలు
- సాగునీటి భవిష్యత్తు ఏమిటి ఆందోళన
- ఇప్పుడే చర్యలు తీసుకోండి



3వ పేజీలో

# తెలుగు సెలబ్రిటీ క్రికెట్ లీగ్ లో ఉత్కంఠ..



2వ పేజీలో

# పతనమైన టమాటా ధర...!

- దేవరాపల్లి మార్కెట్లో కిలో రూపాయి
- ధరలేక కాలువలో పారబోసిన రైతులు





4వ పేజీలో

# పద్మనాభుడు తెప్పోత్సవం ఘన వైభవం..

పద్మనాభంలో తెప్పపై విహరించిన అనంత ➪ కోనేరు నీటిపై దివ్య దర్శనం, భక్తుల పరవశం ➪ హంసవాహనంపై స్వామివారి శోభాయాత్ర, - కోనేరు వద్ద మహోత్సవం ➪ దీపాల కాంతుల్లో దివ్యంగా వెలిగిన తెప్పోత్సవం ➪ ఆధ్యాత్మిక సంబరం, కన్నుల పండుగగా ఉత్సవం ➪ వేలాది భక్తుల సమక్షంలో శాస్త్రోక్తంగా తెప్పోత్సవం







**పద్మనాభం, మార్చి 01, మేజర్‌న్యూస్:** భక్తి నినాదాలతో మారుమోగిన పద్మనాభం కోనేరు ప్రాంగణం ఆదివారం ఆధ్యాత్మిక కాంతులతో కళకళలాడింది. శ్రీ అనంత పద్మనాభ స్వామి దేవస్థానం వార్షిక కల్యాణోత్సవాల్లో భాగంగా నిర్వహించిన స్వామివారి తెప్పోత్సవం భక్తుల హృదయాలను పరవశింపజేసింది. హంసవాహనంపై అలంకరించిన స్వామివారి దర్శనం కన్నుల పండుగగా మారి, కోనేరు నీటిమీద సాగిన తెప్పయాత్ర భక్తి తరంగాలను రేపింది. దేవాదాయ శాఖ మరియు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఈ కళ్యాణోత్సవాలకు స్థానిక ప్రజాప్రతినిధులు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అశేష జనము మరియు ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు ముఖ్య అతిథులు వీఐపీలు ప్రజాప్రతినిధులు అందరి సమక్షంలో కన్నుల పండగ శ్రీ అనంత పద్మనాభ స్వామి వారి తెప్పోత్సవం ఎంతో ఘనంగా నిర్వహించారు. కుంతి మాధవస్వామి ఆలయంలో ఉన్నటువంటి మూలవిరాటును హంస వాహనంపై అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించి హంస వాహనంపై స్వామివారిని పద్మనాభం జంక్షన్ వద్ద గల కోనేరు వద్దకు తీసుకొని వచ్చారు. ఈ కార్యక్రమంలో కుంతి మాధవస్వామి ఆలయం వద్ద నుండి వివిధ సంస్కృతి కార్యక్రమాలు భక్తి పాటలు స్వామి వారి భజనలు కీర్తనలు చేస్తూ బాణాసంచా పేల్చుతూ దారిపొడుగున స్వామి నామాన్ని స్మరిస్తూ కోనేరు వద్దకు చేరుకొని ఎంతో భక్తిశ్రద్ధలతో ఈ తెప్పోత్సవని నిర్వహించారు. మార్చి రెండో తారీఖున స్వామివారి రథోత్సవం, మార్చి 4వ తారీఖున స్వామివారి పుష్పయాగం నిర్వహించనున్నట్లు దేవాదాయ శాఖ వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం యువ నాయకులు గంట రవితేజ, తెలుగుదేశం టిడిపి మండల అధ్యక్షులు కోరడ రమణ, టిడిపి మాజీ మండల అధ్యక్షులు కాళ్ల నగేష్ కుమార్, స్థానిక ఎంపీపీ కంటుబోతు రాంబాబు, స్థానిక ఎంపీటీసీ కంటుబోతు లక్ష్మీనాయుడు, స్థానిక సర్పంచ్ తాలాడ పాప,మాజీ జెడ్పిటిసి కసిరెడ్డి దామోదర్ రావు, ఆలయ కార్య నిర్వాహణ అధికారి పి ఎల్ ఎన్ రాజు, పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు, స్థానిక పెద్దలు, గ్రామస్తులు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు, దేవాదాయ శాఖ మరియు పోలీసు వారు తదితరులు పాల్గొన్నారు.

### - అనంత పద్మనాభ స్వామి దివ్య వైభవం

పద్మనాభ మండలంలో వెలసి ఉన్న శ్రీ అనంత పద్మనాభ స్వామి దేవస్థానం ప్రాంతీయ భక్తులకు ఆధ్యాత్మిక ప్రేరణాకేంద్రంగా నిలిచింది.అనాది కాలం నుండి ఈ క్షేత్రం వైష్ణవ సంప్రదాయానికి నిలయంగా ప్రసిద్ధి చెందింది. "అనంత" అంటే ఆదిశేషుడు, "పద్మనాభ" అంటే నాభిలో నుండి బ్రహ్మడిని ఉద్భవింపజేసిన మహావిష్ణువు, ఈ స్వరూపమే ఇక్కడి స్వామివారి ప్రత్యేకతగా భావించబడుతుంది. ఈ క్షేత్రంలో స్వామివారిని దర్శించుకుంటే సర్పదోషాలు, గ్రహబాధలు తొలగుతాయని భక్తుల విశ్వాసం. ముఖ్యంగా కల్యాణోత్సవాలు, రథోత్సవం, తెప్పోత్సవం సమయంలో ఆలయ ప్రాంగణం భక్తులతో నిండిపోతుంది. శాస్త్రోక్త పూజలు, వేదమంత్రాల నినాదాలు, హారతుల కాంతులు క్షేత్రానికి మరింత మహిమాన్విత వాతావరణాన్ని అందిస్తాయి. పురాతన శిల్పకళా వైభవంతో నిలిచిన ఈ దేవాలయం చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలకు ఆధ్యాత్మిక కేంద్రంగా మాత్రమే కాక, సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకగా నిలుస్తోంది. ప్రతి ఏడాది జరిగే దిపోత్సవం తో భక్తి, సంప్రదాయం, సంస్కృతుల సమ్మేళనంగా నిలిచి స్వామివారి వైభవాన్ని చాటుతున్నాయి..ప్రతి ఏడాది వచ్చే తెప్పోత్సవం భక్తుల లో మైమరిపిస్తోంది.

# డేటా సెంటర్ల పేరుతో భూ బాగోతం

**విశాఖపట్నం, ప్రత్యేక ప్రతినిధి, మార్చి 01, మేజర్‌న్యూస్:** విశాఖ జిల్లా రియల్ ఎస్టేట్ రంగంలో కొత్త చర్చ మొదలైంది. "డేటా సెంటర్లు -- సెమీ కండక్టర్ ప్లాంట్లు" పేరుతో విలువైన భూములను కారు చౌకగా కట్టబెట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా ఆనందపురం మండలం తర్లువాడ కొండ సమీపంలో "గూగుల్ డేటా సెంటర్" ఏర్పాటు అవుతోందనే ప్రచారం భారీగా సాగడంతో ఆ ప్రాంతంలో భూముల ధరలు ఒక్కసారిగా పెరిగాయి. ఒక గిగా వాట్ సామర్థ్యంతో రూ.1.36 లక్షల కోట్ల పెట్టుబడితో డేటా సెంటర్ వస్తోందని ప్రచారం చేయడంతో పాటు, సుమారు 300 ఎకరాల భూమిపై పనులు ప్రారంభమయ్యాయనే సమాచారం చక్కర్లు కొడుతోంది. అదనంగా మరో 170 ఎకరాలను కేటాయించాలనే యోచనలో ప్రభుత్వం ఉందని ప్రచారం జరుగుతోంది. ఈ ప్రాజెక్టును గూగుల్ పేరుతో ప్రచారం చేస్తూ, తర్వాత ఆధాని గ్రూప్ కు అనుబంధంగా భూములు కేటాయించే ప్రయత్నాలు జరుగుతున్నాయనే ఆరోపణలు వెలువడుతున్నాయి. అడవివరం జైలు స్థలానికి బదులుగా మధురవాడలో ఉన్న 106 ఎకరాల ప్రభుత్వ భూమిని ప్రాజెక్ట్ కోసం ఇవ్వాలని జిల్లా రెవెన్యూ అధికారులు సింహాచలం దేవస్థానం కు లేఖ రాసినట్లు సమాచారం. ఈ భూములను ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ (ఏపీఐఐసీ)కి అప్పగించే ప్రక్రియపై కూడా చర్చ నడుస్తోంది. మొదట తర్లువాడలోనే డేటా సెంటర్ వస్తోందని ప్రచారం చేయగా, తాజాగా అనకాపల్లి జిల్లా రాంబిల్లిలో ప్రాజెక్ట్ ఏర్పాటు చేస్తామని కొత్త ప్రకటనలు వినిపిస్తున్నాయి. ఈ మార్పులతో రెండు ప్రాంతాల్లోనూ భూముల ధరలు ఒక్కసారిగా పెరిగాయి. తర్లువాడ పరిసర 10 కిలోమీటర్ల పరిధిలో గజం ధర రూ.10 వేల నుండి రూ.20--30 వేల వరకు పెరిగిందని స్థానికులు చెబుతున్నారు. విశాఖపట్నం మెట్రోపోలీటన్ రీజియన్



డెవలప్మెంట్ అథారిటీ (వీఎంఆర్డీఏ) అనుమతులతో లేఔట్లు పేరుతో అమ్మకాలు వేగం పుంజుకున్నాయి. మరోవైపు పంచాయతీ లేఅవుట్ల పేరిట అనధికార ప్లాట్లు వేస్తూ కొందరు భారీగా లాభాలు ఆర్జిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. విశాఖ--అనకాపల్లి జిల్లాల్లో రాంబిల్లి సహా పలు ప్రాంతాల్లో కలిపి దాదాపు వెయ్యి ఎకరాల భూమిని డేటా సెంటర్ల పేరుతో కేటాయించే ప్రయత్నాలు జరుగుతున్నాయనే వార్తలు వినిపిస్తున్నాయి. రియల్ ఎస్టేట్ బూమ్ తగ్గిపోవడంతో రాజకీయ నేతలు--రియల్ ఎస్టేట్ వ్యాపారులు కుమ్మక్కై ఈ ప్రచారాలు చేస్తున్నారని కొందరు ఆరోపిస్తున్నారు. "ముందు ఒక ప్రాంతం పేరు చెప్పి ధరలు పెంచి, తర్వాత మరొక ప్రాంతం పేరు చెబుతూ భూ వ్యాపారం జోరందిస్తున్నారు" అని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం అధికారికంగా స్పష్టత ఇవ్వాలని, డేటా సెంటర్ ప్రాజెక్టులపై నిజమైన వివరాలు వెల్లడించాలని ప్రజలు కోరుతున్నారు.

## తెలుగు సెలబ్రిటీ క్రికెట్ లీగ్ లో ఉత్కంఠ..



**మధురవాడ, మార్చి 01, మేజర్‌న్యూస్:** మధురవాడ వైఎస్ రాజశేఖరరెడ్డి ఏసీఏ,విడిసిఏ స్టేడియం వేదికగా జరుగుతున్న తెలుగు సెలబ్రిటీ క్రికెట్ లీగ్ రెండో రోజు పోటీలను భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆదివారం ప్రారంభించారు. టాస్ వేసి మ్యాచ్‌కు శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బలమైన జట్ల మధ్య జరుగుతున్న పోటీలు ప్రేక్షకులకు ఉత్కంఠభరిత క్రీడా వినోదాన్ని అందిస్తున్నాయని పేర్కొన్నారు. విశాఖ నగరానికి క్రీడా చరిత్రలో ప్రత్యేక స్థానం ఉందని, ఈ సెలబ్రిటీ క్రికెట్ లీగ్ నగర ప్రజలకు మంచి అనుభూతిని కలిగించిందన్నారు. అంతర్జాతీయ క్రికెట్‌కు సాక్ష్యంగా నిలిచిన ఈ స్టేడియంలోనే భారత మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోని కెరీర్‌లో కీలక మలుపు తిరిగిందని గుర్తుచేశారు. అలాంటి ప్రాముఖ్యత కలిగిన వేదికపై సెలబ్రిటీ క్రికెట్ లీగ్ నిర్వహించడం విశాఖకు గౌరవకారణమన్నారు. సెలబ్రిటీ క్రికెట్ లీగ్‌ను ఈ మైదానంలో నిర్వహించేందుకు ఏసీఏ ను ఒప్పించిన నిర్వాహకుడు రాంబాబును ఎమ్మెల్యే అభినందించారు. క్రీడా అభివృద్ధికి ఇలాంటి కార్యక్రమాలు మరింత ప్రోత్సాహాన్ని ఇస్తాయని తెలిపారు. రెండో రోజు మ్యాచ్‌లను ఆసక్తిగా వీక్షించేందుకు పెద్ద సంఖ్యలో అభిమానులు హాజరయ్యారు. పోటీలు విజయవంతంగా ముగియాలని ఆకాంక్షిస్తూ ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు.

# మహిళ భద్రతే మా ధ్యేయం.. సీపీ స్పష్టం

**- మహిళ దినోత్సవ వేడుకల్లో సీపీ వినూత్న కార్యక్రమం - భద్రతదఆత్మవిశ్వాసం, ఆర్థిక స్వావలంబనపై స్పష్టమైన సందేశం - ప్రతి మహిళ ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి - వేధింపుల విషయం లో మహిళలకు పూర్తిగా ప్రొటెక్షన్ - విద్య,ఉద్యోగమే మహిళకు నిజమైన రక్షణ - గృహహింసకు కఠిన చర్యలు తప్పవు - మహిళ శక్తికి వందనం చేసిన పోలీసులు**













**(క్రైం బ్యూరో : మేజర్ న్యూస్)**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా విశాఖ సిటీ పోలీస్ ఆధ్వర్యంలో నగరంలో వినూత్న కార్యక్రమం నిర్వహించారు. మహిళల భద్రత, హక్కులు, ఆత్మగౌరవం మరియు భవిష్యత్ లక్ష్యాలపై దృష్టి సారిస్తూ సిటీ పోలీస్ కమిషనర్ ప్రేరణాత్మక సందేశాన్ని అందించారు. కార్యక్రమంలో వివిధ వృత్తులకు చెందిన మహిళలు, విద్యార్థినులు,స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ మహిళలు ఎక్కడైనా, ఆన్‌లైన్ గానీ ఆఫ్‌లైన్ గానీ వేధింపులకు గురికాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. మహిళలపై నేరాలకు పాల్పడే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆత్మవిశ్వాసమే నిజమైన శక్తి యువతకు ప్రత్యేక సందేశం ఇస్తూ, తాత్కాలిక భావోద్వేగాల కారణంగా జీవితంపై తీవ్ర నిర్ణయాలు తీసుకోవద్దని సూచించారు. ప్రతి అమ్మాయి తన లక్ష్యాలపై దృష్టి పెట్టి,ఆత్మ విశ్వాసంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. “ఒక వ్యక్తి అభిప్రాయం మీ జీవితాన్ని నిర్ణయించదు. మీ భవిష్యత్తు మీ చేతుల్లోనే ఉంది” అని స్పష్టం చేశారు. విద్య,ఉద్యోగమే రక్షణ మహిళలు చిన్న వయసు నుంచే ఉన్నత విద్యను లక్ష్యంగా పెట్టుకుని ఆర్థికంగా స్వావలంబన సాధించాలని సూచించారు. ఆర్థిక స్వాతంత్ర్యం మహిళలకు గౌరవాన్ని, భద్రతను, నిర్ణయాధికారాన్ని ఇస్తుందని పేర్కొన్నారు. గృహహింస బాధితులకు అండ గృహహింసకు గురవుతున్న మహిళలు భయపడకుండా ముందుకు రావాలని, వారికి పూర్తి సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు. అవసరమైతే స్వచ్ఛంద సంస్థల సహకారంతో బాధిత కుటుంబాలకు సహాయం అందిస్తామని తెలిపారు. సురక్షిత నగరం’ లక్ష్యం మహిళలకు అత్యంత సురక్షిత నగరంగా విశాఖ ను దేశవ్యాప్తంగా నిలబెట్టడమే కాక, అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లడమే లక్ష్యమని వెల్లడించారు. హోంగార్డు నుంచి ఉన్నతాధికారుల వరకు ప్రతి ఒక్కరూ అదే లక్ష్యంతో పని చేస్తున్నారని చెప్పారు. కార్యక్రమం చివరగా మహిళ లందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఎలాంటి సమస్య వచ్చినా పోలీసులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమం మహిళల్లో కొత్త ఆత్మవిశ్వాసాన్ని నింపిందని పాల్గొన్న వారు అభిప్రాయపడ్డారు.

**- మన తల్లి కి ఇచ్చే గౌరవం ప్రతి మహిళకు ఇవ్వాలి.. : సీపీ శంఖబ్రత బాగ్చి**

మన తల్లి కి ఇచ్చే గౌరవం ప్రతి మహిళకు ఇవ్వాలని పోలీసు కమిషనర్ శంఖబ్రత బాగ్చి అన్నారు. “మహిళల భద్రత మా బాధ్యత,భద్రత మాత్రమే కాదు...ముఖ్యంగా వారి పట్ల మర్యాద ప్రవర్తన ముఖ్యం.మహిళలపై ఏ రూపంలోనైనా వేధింపులు సహించబోము. ప్రతి అమ్మాయి ఆత్మవిశ్వాసంతో, భయరహితంగా తన కలలను సాకారం చేసుకునే వాతావరణం కల్పించడం పోలీసుల ధర్మం.ప్రేమ, ఒత్తిళ్లు లేదా పరిస్థితుల కారణంగా జీవితాన్ని తక్కువగా అంచనా వేయకండి. మీ భవిష్యత్తు అపారమైన అవకాశాలతో నిండి ఉంది. విద్య, ఆర్థిక స్వావలంబన మరియు ధైర్యమే మహిళకు నిజమైన రక్షణ. గృహహింస గానీ, ఆన్‌లైన్ వేధింపులు గానీ ఎదురైతే భయపడకండి వెంటనే పోలీసులను సంప్రదించండి. మహిళల కోసం కఠిన చర్యలు తీసుకోవడంలో ఎలాంటి రాజీ ఉండదు. మహిళలు సురక్షితంగా, స్వేచ్ఛగా జీవించే నగరంగా విశాఖ నగరం దేశానికి ఆదర్శంగా నిలబెట్టడమే మా లక్ష్యం.

## వంశధార కాలవ గట్టు కృష్ణార్పణం..!



**నరసన్నపేట, మార్చి 1, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణం దరి జమ్ము జంక్షన్ వద్ద వంశధార ఎన్బిసి కాలువ గట్టును గత నాలుగు సంవత్సరాలు క్రితం కొంతమంది ఆక్రమించుకుని భారీ భవంతులను నిర్మాణం చేశారు. అప్పటి అధికారులు చూసి చూడనట్టు వ్యవహరించడంతో ఆ స్థలం ప్రాంతం అయిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. నేడు మిగిలిన స్థలాన్ని ఆక్రమించేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టారని, వంశధార కాలువ ఆధునీకరణ సమయంలో భవిష్యత్తు కాలువ విస్తరణ కోసం కొంతమేర స్థలాన్ని సేకరించారని నేడు ఆ స్థలం కూడా ఆక్రమణ గురవుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.సుమారు 60 అడుగుల వెడల్పుతో వంశధార కాలువకు ఇరువైపులా స్థలాన్ని సేకరించినట్లు స్థానికులు రైతులు అంటున్నారు. గత కొద్ది రోజుల క్రితం జమ్ము జంక్షన్ వద్ద వంశధార కాలువపై మళ్ళీ ఆక్రమణలు మొదలయ్యాయని, గతంలో జరిగిన విధంగానే ఆక్రమణ పునరావృతం అవుతుందని, వంశధార రెవెన్యూ అధికారులు పరిశీలించి చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## షిప్‌యార్డ్‌లో నాగుపాము కలకలం..



**పెద గంట్యాడ, మేజర్‌న్యూస్:** విశాఖ హిందుస్థాన్ షిప్‌యార్డ్‌లో మరమ్మతుల కోసం నిలిపిన ప్రముఖ సముద్ర పరిశోధనా నౌక ‘సాగర కన్య’లో పాముల ల్ కలకలం రేపింది. నౌకలో పనులు ప్రారంభించిన కార్మికులు ఒక్కసారిగా పాము కనిపించడంతో భయంతో బయటకు పరుగులు తీశారు. వెంటనే నౌక తలుపులు మూసివేసి, పనులను తాత్కాలికంగా నిలిపివేశారు. అండమాన్ సమీపంలో కొంతకాలం నిలిపి ఉంచిన సమయంలో పాములు నౌకలోకి ప్రవేశించి ఉండవచ్చని అనుమానిస్తున్నారు. నెల రోజుల క్రితం మరమ్మతులు మొదలుపెట్టినప్పుడు ఒక పాము కనిపించడంతో పనులు ఆగిపోయాయి. ఇటీవల మళ్లీ పనులు ప్రారంభించగా భారీ కొండచిలువతో పాటు బుసలు కొడుతున్న నాగుపాము దర్శనమిచ్చినట్లు కార్మికులు తెలిపారు. సమాచారం అందుకున్న స్నేక్ క్యాచర్ నాగరాజు వెంటనే అక్కడికి చేరుకుని చాకచక్యంగా నాగుపామును పట్టుకున్నారు. అయితే ఇంజన్ గది పరిసరాల్లో మరిన్ని పాములు ఉండే అవకాశం ఉందని ఆయన హెచ్చరించడంతో సిబ్బందిలో ఆందోళన నెలకొంది. భద్రతా చర్యలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు.

## గ్రామ సింహాల దాడిలో గొర్రె పిల్ల మృతి



**ఆనందపురం, మార్చి 1, మేజర్‌న్యూస్:** ఆనందపురం మండలం బంటుపల్లి గ్రామపంచాయతీలో గ్రామ సింహాలు దాడిలో గొర్రె పిల్ల మృతి చెందింది. చందక వారి కల్లాలలో రమణ అనే వ్యక్తి ఎప్పటిలాగే ఇంటిదగ్గర ఉండడంతో వీధి కుక్కలు సైర విహారం చేసి గొర్రె పిల్లను తీవ్రంగా గాయపరిచాయి. అనంతరం కొద్ది దూరంలో తీసుకెళ్లి వివరంగా దాడి చేయడంతో అక్కడికక్కడే మృతి చెందింది ఈ సంఘటనతో గ్రామ ప్రజలు ఇప్పటికైనా ప్రభుత్వాలు స్పందించి కుక్కలను ఏరువేత కార్యక్రమాన్ని చేపట్టాలని కోరారు ఏదేమైనా సరే ఈరోజు జంతువు కావచ్చు రేపు మనిషికి ఇదే సమస్య కావచ్చు. కావున ఈ వీధి కుక్కలు సమస్యను జీవీఎంసీ అధికారులు పంచాయతీ అధికారులు పరిష్కరించాలని స్థానికులు వాపోతున్నారు.




## త్రాగునీటికి సమస్యలు లేకుండా చర్యలు

**- సర్పంచ్ బి.గంగ అప్పలనాయుడు**



**మునగపాక, మార్చి 01, మేజర్‌న్యూస్:** మండలంలో మూలపేట గ్రామంలో రానున్న వేసవి కాలము దృష్ట్యా త్రాగునీటికి సమస్యలు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని సర్పంచ్ బి శెట్టి గంగ అప్పలనాయుడు తెలిపారు,ముందస్తు జాగ్రత్తగా శిథిలావస్థలో ఉన్న పైపులను, లీక్ అవుతున్న పైపులను తొలగించి వాటి స్థానంలో కొత్త పైపులను వేయించి మంచినీటికి సమస్యలు లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని సర్పంచ్ బీ సెట్టి గంగఅ ప్ప ల నాయుడు తెలిపారు, అదేవిధంగా పంచాయతీ పరిధిలో త్రాగునీటికి, పారిశుధ్యం, వీధి దీపాల పై మా పంచాయతీ పాలకవర్గం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని అన్నారు, పంచాయతీ కార్యదర్శి మొల్లేటి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు

## నేడు కలెక్టరేట్ లో పి.జి.ఆర్.ఎస్, రెవిన్యూ క్లినిక్

**- అర్జీల సమాచారం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 1100కు కాల్ చేసి తెలుసుకోవాలి : జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్**



**అనకాపల్లి ప్రతినిధి, మార్చి 01, మేజర్‌న్యూస్:** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్), రెవెన్యూ క్లినిక్ ల కార్యక్రమాన్ని నేడు మార్చి 02 వ తేదీ సోమవారం ఉదయం 10 గంటలకు కలెక్టరేట్ సమావేశ మందిరంతో పాటు జిల్లాలో అన్ని మండల, డివిజన్ స్థాయి కార్యాలయాల లో నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ ఆదివారం ప్రకటనలో పేర్కొన్నారు. పి.జి.ఆర్.ఎస్ లో సమర్పించిన అర్జీల సమాచారం కోసం 1100 టోల్ ఫ్రీ నెంబర్ కు నేరుగా కాల్ చేసి తెలుసుకోవాలని అర్జీదారులకు కలెక్టర్ సూచించారు.పి జి ఆర్ ఎస్ కు హాజరు కాని అర్జీదారులు (మీ కోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ ద్వారా అర్జీలు నమోదు చేసుకోవచ్చని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

## కోడూరు సబ్ స్టేషన్ పరిధిలో కొన్ని గ్రామాలకు నేడు విద్యుత్ సరఫరా నిలిపివేయ,బడుతుంది

**విమాడుగుల, మార్చి 01, మేజర్‌న్యూస్:** మాడుగుల మండలం కోడూరు సబ్ స్టేషన్ నందు విద్యుత్ వినియోగదారులకు విజ్ఞప్తి 33/1కెవిఎం కోడూరు సబ్ స్టేషన్ నందు మరమ్మతులు నిమిత్తం సబ్ స్టేషన్ పరిధిలో 2.3.2026 తేదీన సోమవారం నాడు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1:00 వరకు సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని కావున ప్రజలు సహకరించాలని విద్యుత్ ఎడ్యుకేటివ్ ఇంజనీరు ఎస్ రామారావు నర్సీపట్నం వారు తెలియజేశారు

## ఎన్టీఆర్ ఆసుపత్రిలో స్పీకర్ అయ్యన్నపాత్రుడి ఆకస్మిక తనిఖీ

**- నాణ్యత లోపిస్తే సహించేది లేదు - కాంట్రాక్టర్ తీరుపై ఆగ్రహం, విజిలెన్స్ విచారణకు ఆదేశం**





**నర్సీపట్నం, మార్చి 1, మేజర్‌న్యూస్:** ఎన్టీఆర్ ప్రభుత్వ ఆసుపత్రిని రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రి మరమ్మతులు, రంగులు వేసే పనుల కోసం నాబార్డ్ కింద సుమారు రూ. 40 లక్షల నిధులను స్పీకర్ మంజూరు చేయించారు. ఈ నిధులతో జరుగుతున్న పనులను స్థానిక కౌన్సిలర్ చింతకాయల పద్మావతితో కలిసి ఆయన పర్యవేక్షించారు. అయితే, పనుల్లో నాణ్యత లోపించడాన్ని గమనించిన స్పీకర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసి, కాంట్రాక్టర్ లక్ష్మీనారాయణను గట్టిగా నిలదీశారు. తక్షణమే ఈ వ్యవహారంపై విజిలెన్స్ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి, సమగ్ర విచారణ చేపట్టాలని ఆదేశించారు. పనుల్లో ఎటువంటి అవకతవకలు జరిగినా అందుకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. అంతేకాకుండా, పనుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన కాంట్రాక్టర్ లక్ష్మీనారాయణను బ్లాక్ లిస్టులో పెట్టాలని సంబంధిత అధికారులకు స్పీకర్ అయ్యన్నపాత్రుడు స్పష్టమైన సూచనలు చేశారు. ఈ పర్యవేక్షణలో సూపరింటెండెంట్ డాక్టర్ సుధా శారద, హాస్పిటల్ సిబ్బంది ఉన్నారు.

## బాణాసంచా తయారీ కేంద్రాలపై పోలీసుల ఉక్కుపాదం

**- నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు - జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా - జిల్లా వ్యాప్తంగా పోలీసుల విస్తృత తనిఖీలు**



**అనకాపల్లి, మార్చి 01, మేజర్‌న్యూస్:** కాకినాడ జిల్లా వేట్లపాలెంలో జరిగిన దురదృష్టకర సంఘటనను దృష్టిలో ఉంచుకుని, రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఆదేశాల మేరకు అనకాపల్లి జిల్లా వ్యాప్తంగా బాణాసంచా తయారీ, నిల్వ కేంద్రాలలో జిల్లా పోలీస్ యంత్రాంగం ముందస్తు తనిఖీలు చేపట్టింది. జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా స్వయంగా రంగంలోకి దిగి, జిల్లాలోని అన్ని సబ్-డివిజన్ల పరిధిలో తనిఖీలకు ఆదేశాలు జారీ చేశారు. ?ఈ మేరకు అనకాపల్లి, నర్సీపట్నం, పరవాడ డీఎస్పీల పర్యవేక్షణలో అన్ని స్టేషన్ల హౌస్ ఆఫీసర్లు, ఫైర్, రెవెన్యూ శాఖల సమన్వయంతో జిల్లావ్యాప్తంగా లైసెన్స్ ఉన్న, అనధికారిక యూనిట్లపై దాడులు నిర్వహించారు. ఎక్స్‌ప్లోజివ్ రూల్స్, పీఈఎస్ఓ నిబంధనల ప్రకారం చెల్లుబాటు అయ్యే తయారీ/నిల్వ లైసెన్స్‌లు ఉన్నాయా లేదా అని తనిఖీ చేశారు. షెడ్లలో అనుమతించిన పరిమితికి మించి పేలుడు పదార్థాలను నిల్వ చేయకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. మిక్సింగ్, ఫిల్లింగ్, ప్యాకింగ్, ఎండబెట్టే విభాగాలు నిబంధనల ప్రకారం నిర్ణీత దూరంలో ఉన్నాయో లేదో పరిశీలించారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరగకుండా స్పార్క్-ప్రూఫ్ సిస్టమ్స్, ఎర్తింగ్ సౌకర్యాలను తనిఖీ చేశారు. శిక్షణ పొందిన వ్యక్తులే పని చేస్తున్నారా? చైల్డ్ లేబర్ ఉన్నారా? సింథటిక్ దుస్తులు ధరించకుండా కాటన్ దుస్తులనే వాడుతున్నారా అనే అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అగ్నిమాపక పరికరాల లభ్యత, ఎగ్జిట్ పాయింట్లు, పొగత్రాగడంపై నిషేధం వంటి భద్రతా ప్రమాణాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా మాట్లాడుతూ "జిల్లాలో ఎక్కడైనా అనధికారికంగా బాణాసంచా తయారు చేసినా లేదా నిల్వ ఉంచినా తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించడమైనది. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే ఏ ఒక్కరిని వదిలిపెట్టే ప్రసక్తే లేదు అని అన్నారు.ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా ఈ తనిఖీలు నిర్వహించడమైనదని, ప్రజలు కూడా తమ పరిసరాల్లో ఎవరైనా అక్రమంగా పేలుడు పదార్థాలను నిల్వ ఉంచితే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

## పతనమైన టమాటా ధర..!

**- దేవరాపల్లి మార్కెట్లో కిలో రూపాయి - ధరలేక కాలువలో పారబోసిన రైతులు**



**దేవరాపల్లి, మార్చి 1, మేజర్‌న్యూస్:** దేవరాపల్లి హోల్సేల్ మార్కెట్లో టమాటా ధర పతనమైంది. టమాటా ధర రోజు రోజుకు తగ్గిపోవడంతో రైతులు నిరాశ చెంది ఆదివారం మార్కెట్ కి తీసుకొచ్చిన టమాటాలను పక్కనే ఉన్న రైవాడ కాలువలో పారబోసి వెనుతిరిగారు. ఆదిలలలవారం ఒక్కసారి కిలో రూపాయికి ధర పలకడంతో చేసేదేమీ లేక రైతులు దిగాలు చెందారు. మండలంలోని పలు గ్రామాలలో రైతులు విస్తారంగా టమాటా పంటను పండించారు. పంట కూడా ఆశాజనకంగా ఉండడంతో రైతు ఆనందం వ్యక్తం చేశారు. ఈ పంటను మార్కెట్ కి తరలించే సమయంలో ధర ఒక్కసారిగా పడిపోవడంతో రైతుల ఆశలు ఆవిరి అయ్యాయి. కనీసం గిట్టుబాటు ధర రాకపోవడం అన్యాయమని టమాటా రైతును ఆదుకోవాలని ఈ ప్రాంత రైతాంగం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.




## కాకినాడ ఘటన నేపథ్యంతో ఫైర్‌వర్క్స్ యూనిట్‌పై సీఐ సడెన్ తనిఖీ



**బాడంగి, మార్చి 1, మేజర్‌న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్ లోని కాకినాడ జిల్లాలో ఇటీవల జరిగిన బాణసంచా పేలుడు ఘటనను దృష్టిలో పెట్టుకుని అప్రమత్తమైన పోలీసులు బాడంగి మండలంలో తనిఖీలు ముమ్మరం చేశారు. ఈ క్రమంలో బొబ్బిలి రూరల్ సీఐ ఎస్. శ్రీనివాస్ ఆదివారం బాడంగి మండలం ఎరుకలపాకల గ్రామంలో ఉన్న అమ్మ భగవాన్ ఫైర్ వర్క్స్ యూనిట్‌ను ఆకస్మికంగా పరిశీలించారు.యూనిట్‌కు సంబంధించిన లైసెన్స్ గడువు చెల్లుబాటు, నిల్వ ఉంచిన ముడి పదార్థాల పరిమాణం, బాణసంచా తయారీ విధానాలు, అమలు చేస్తున్న భద్రతా ప్రమాణాలను సీఐ సమగ్రంగా తనిఖీ చేశారు. ఫైర్ సేఫ్టీ పరికరాలు సక్రమంగా పనిచేస్తున్నాయా లేదా అన్న అంశంపై ప్రత్యేక దృష్టి సారించారు. ఫైర్ అలారమ్ వ్యవస్థ, ఎమర్జెన్సీ ఎగ్జిట్ మార్గాలు, ప్రమాద నివారణ చర్యలను కూడా పరిశీలించారు. అక్కడ పనిచేస్తున్న సిబ్బంది వివరాలు, వారి అనుభవం--నైపుణ్యత, భద్రతా శిక్షణ పొందిన తీరు, సీసీ కెమెరాల ఏర్పాటు మరియు పనితీరు తదితర అంశాలను సవివరంగా పరిశీలించారు. రికార్డులు సక్రమంగా నిర్వహించాలని, భద్రతా ప్రమాణాలలో ఎలాంటి రాజీ పడకూడదని యూనిట్ యాజమాన్యానికి స్పష్టం చేశారు. ప్రజల ప్రాణాలు అత్యంత విలువైనవని, చిన్నపాటి నిర్లక్ష్యం పెద్ద ప్రమాదాలకు దారితీస్తుందని హెచ్చరించిన సీఐ, ప్రభుత్వ నిబంధనలను కచ్చితంగా పాటించాలని సూచించారు. వైస్ ఎంపీపీ అమ్మ భగవాన్ ఫైర్ వర్క్స్ యూనిట్ యజమాని పాలవలస గౌరు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## కొత్తవలస మోడల్ పాఠశాలలో సైన్స్ డే



**కొత్తవలస, మార్చి 1, మేజర్‌న్యూస్:** మండలంలోని అర్ధాన్నపాలెం సమీపంలో గల మోడల్ పాఠశాలలో సైన్స్ డే ఎంతో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పిల్లల సైన్స్ కు సంబంధించిన వివిధ రకాల మోడలు ప్రాజెక్టులు తయారు చేశారు ఈ ప్రాజెక్టులో ప్రదర్శనానికి పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేశారు ఇందులో భాగంగా చున్నారు ప్రాజెక్ట్ గురించి చక్కగా వివరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ ప్రసన్నలక్ష్మి మాట్లాడుతూ సైన్స్ జీవితంలోకి భాగం అన్నారు భారతరత్న అవార్డు గ్రహీత సివి రామన్ గురించి వివరించారు ఎలా సైన్స్ డే జరపడం వలన చిన్నారులకు ఆసక్తి సృజనాత్మకత ఆలోచన శక్తి మెరుగు మెరుగుపడుతుందన్నారు. ముఖ్యంగా చిన్నారులు పంచాయతీ కార్యవర్గ సభ్యులతో రౌండ్ టేబుల్ సమావేశం కూడిన వేషధారణ పలువురుని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ప్రసన్నలక్ష్మి సిహెచ్.శ్రీనివాసరావు బి రత్నకుమార్. టి. ఆర్.పారిజాతం జి. శ్రీలిఖిత. పి.ఏ వి ఎస్ గణేష్. ఎస్.కె ప్రవీణ్ బేగం. శివ ప్రసాద్. అనురాధ మిగతా పాఠశాల సిబ్బంది విద్యార్థుల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# భోగాపురంలో ఆంధ్రప్రదేశ్ యూత్ వాలీబాల్ ఎంపికలు

**– అండర్-21 బాల బాలికల ఎంపికలు – పోటీలను ప్రారంభించిన నెల్లిమర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవి**





**భోగాపురం, మార్చి 1, మేజర్‌న్యూస్:** ప్రఖ్యాతిగాంచిన ఆంధ్రప్రదేశ్ యూత్ వాలీబాల్ అండర్-21 బాల బాలికల విభాగానికి చెందిన క్రీడాకారుల ఎంపిక భోగాపురం వేదిక అయింది. జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ఆదివారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి రాష్ట్రంలో వివిధ జిల్లాల క్రీడాకారులు పాల్గొన్నారు. బాలుర విభాగంతో పాటు బాలికల విభాగానికి సెలక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఈ ఎంపికలు చేపట్టారు. ఎంపికైన వీరు మార్చి 15 నుండి 20 వరకు భువనేశ్వర్ లో జరిగే జాతీయస్థాయి పోటీలలో ఆడనున్నారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ప్రారంభించిన నెల్లిమర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే లోకం నాగ మాధవి విద్యార్థులను అభినందిస్తూ క్రీడలు మానసికోల్లాసానికి ఎంతో ఉపయోగపడతాయని, ప్రతి విద్యార్థి చదువుతోపాటు క్రీడల ద్వారా ఉన్నత శిఖరాలను అధిరోహించేవారిలో కొందరిని గుర్తుచేశారు. ఈ సందర్భంగా ఏదైతే సెలక్షన్ కమిటీలో ఎంపికైన క్రీడాకారులకు ఈనెల 6వ తేదీ నుండి 13 వరకు మిరాకల్ లో వేదిక ఇస్తూ కోచింగ్ క్యాంపు నిర్వహించేందుకు, విద్యార్థులకు అవసరమైన అన్ని వసతులను కల్పించేందుకు ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు వాలీబాల్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కేవీఏఎన్ రాజు(చిన్నారి) తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వాలీబాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సత్యేంద్ర వర్మ, జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు సూరిబాబు, అంతర్జాతీయ వాలీబాల్ క్రీడాకారులు సెలక్షన్ కమిటీ సభ్యులు కృష్ణంరాజు, జిల్లా వాలీబాల్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ ఆళ్ల శేఖర్, నాగన్న, కృష్ణంరాజు తదితర సభ్యులతో పాటు జనసేన పార్టీ సీనియర్ నాయకులు కాకర్లపూడి శ్రీనివాసరాజు, పల్లంట్ల జగదీష్, వరుపుల సుధాకర్, గుండు సూరిబాబు, బొల్లు త్రినాథ్, వరుపుల గిరి, పల్ల రాంబాబు, మాతా నవీన్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# గడ్డి మేటుకు నిప్పు అంటుకొని ధాన్యం బస్తాలు దగ్ధం






**లక్క వరపు కోట, మార్చి 1, మేజర్‌న్యూస్:** మండలం లోని ఎల్ కోట మేజర్ పంచాయతీ జామి వీధి లో ఆదివారం జరిగిన అగ్ని ప్రమాదం లో ఇద్దరు రైతులకు చెందిన గడ్డి మేట్లు పూర్తిగా కాలిపోవడం తో పాటు అక్కడే కళ్ళములో దాచు కున్న 50 ధాన్యం బస్తాలు కూడా కాలి పోయాయి వివరాలలోకి వెళితే జామి అప్పలనారాయణ తమ కిచెందిన పంట ను ఈ మధ్య నే నూర్పు వేసి ధాన్యం బస్తాలులో నింపి మిల్లికి తరలించేందుకు సిద్ధం చేసి ఉంచగా ఆదివారం మధ్యాహ్నం అందరు పొలం లో పశువులు మేపు తున్న సమయం లో ఎలా జరిగిందో తెలియదు గడ్డి మేటుకు నిప్పు అంటుకుని ప్రక్కన నే గల బస్తాలు కూడా అగ్నికి అహుతి అయ్యాయి ఈ మంటలు కారణం గా దగ్గర లో గల ఇంకో రైతు బుర్లే సూరి బాబు కి చెందిన గడ్డి మేటు కూడా కాలి పోయింది మంటలు అర్పేందుకు ఎంత ప్రయత్నం చేసినా సాధ్యం కాక పోవడం తో అగ్ని మాపక సిబ్బంది కి సమాచారం ఇవ్వగా వారు వచ్చి మంటలు అదుపులోకి తెచ్చారు ఈ ప్రమాదం లో జామి అప్పలనారాయణ 70 వేలు విలువ కలిగిన ధాన్యం ఆలాగే బుర్లే సూరి బాబు కి చెందిన 30 వేలు విలువ కలిగిన గడ్డి మేటు కాలిపోవడము వలన దాదాపు లక్ష విలువ చేసే ఆస్థి నష్టం వాటిల్లింది అని బాధితులు తెలిపారు మంటలు సకాలంలో అర్పడం వలన ఇతర రైతులకు చెందిన గడ్డి ధాన్యం కి ప్రమాదం తప్పింది

# గుర్తుతెలియని వాహనం ఢీకొని ఒకరు మృతి

**రామభద్రపురం, మార్చి 1, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని ఆరికతోట, బూసాయవలస గ్రామాల మధ్య జాతీయ రహదారిపై ఆదివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో గురు తెలియని వాహనం ఢీకొని ఒకరు మృతిచెందారు. ఎస్ఐ వెలమల ప్రసాదరావు కథనం ప్రకారం మెంటాడ మండలం కుంటినవలస గ్రామానికి చెందిన అల్లూరి బైరాగి (67) కాలినడకన బాడంగి మండలం వాడాడ వెళుతుండగా ఈ ప్రమాదం జరిగిందని తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బాడంగి సీహెచ్సీకి తరలించి అతని కుమారుడు రామకృష్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.



# అంగన్వాడీల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

### - రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు




పెద గంట్యాడ, మేజర్‌న్యూస్: రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ సిబ్బంది ఇచ్చిన "చలో విజయవాడ" పిలుపుపై పల్లా శ్రీనివాసరావు స్పందించారు. గాజువాకలో మీడియాతో మాట్లాడుతూ అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్లు, ఇతర సిబ్బంది సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పూర్తిగా అండగా నిలుస్తోందని స్పష్టం చేశారు. ఆందోళనలకంటే చర్చల ద్వారానే సమస్యలకు శాశ్వత పరిష్కారం సాధ్యమని పేర్కొన్నారు. అంగన్వాడీ సిబ్బంది ఉంచిన పది డిమాండ్లలో తొమ్మిది డిమాండ్లను ఇప్పటికే ప్రభుత్వం పరిష్కరించిందని తెలిపారు. మిగిలిన అంశాలపై సమగ్రంగా పరిశీలన కొనసాగుతోందని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని బాధ్యతాయుత నిర్ణయాలు తీసుకుంటున్నామని వెల్లడించారు. విపక్షాల మాటలకు మోసపోవద్దని సిబ్బందికి సూచించారు. గతంలో వైకాపా పాలనలో అంగన్వాడీలు 40 రోజులు ధర్నాలు చేసినా సమస్యలు పరిష్కారం కాలేదని విమర్శించారు. ప్రస్తుతం గాడితప్పిన వ్యవస్థలను సరిచేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపిస్తున్న సమయంలో ఉద్యమాలు అవసరం లేదన్నారు. చరిత్రలోనే తొలిసారిగా అంగన్వాడీ వేతనాలను రెండు సార్లు పెంచిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానిదని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రతి నెల ఒకటో తేదీన జీతాలు అందేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. రాష్ట్రం క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పటికీ సంక్షేమ కార్యక్రమాల అమలులో వెనుకడుగు వేయలేదన్నారు. 58,204 మంది అంగన్వాడీ వర్కర్లు, సూపర్‌వైజర్లు, బ్లాక్ కోఆర్డినేటర్లకు రూ.75 కోట్ల వ్యయంతో 5జీ స్మార్ట్‌ఫోన్లు అందించి సేవలను ఆధునీకీకరించామని పేర్కొన్నారు. అంగన్వాడీ వ్యవస్థను సాంకేతికంగా బలోపేతం చేయడం ద్వారా సేవల నాణ్యతను పెంచడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.

# సింహాచలంలో ఘనంగా డోలోత్సవం

### - చంద్రగ్రహణం దృష్ట్యా మార్చి 3న ఆలయ ద్వారాల మూసివేత



సింహాచలం, మార్చి 01, మేజర్‌న్యూస్: ఈనెల 3న (మంగళవారం) ఫాల్గుణ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని, శ్రీ వరాహ లక్ష్మీనృసింహ స్వామి వారి దేవస్థానంలో నిర్వహించబోయే డోలోత్సవం, వసంతోత్సవం, గ్రామ తిరువీధి ఉత్సవాల ఏర్పాట్లపై నేడు ఆలయ కళ్యాణ మండపంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆలయ ఇంజనీరింగ్ అధికారులు, సహాయ కార్యనిర్వహణ అధికారులు మరియు ప్రధాన అర్చకులు ఈ సమావేశంలో పాల్గొని ఉత్సవాల నిర్వహణపై చర్చించారు. ఈనెల 3న తెల్లవారుజామున 4.00 గంటలకు స్వామివారు మెట్ల మార్గం ద్వారా కొండ దిగువకు వేంచేస్తారు. పుష్కరిణి సత్రం వద్ద ఉన్న ఉద్యానవన మండపంలో డోలోత్సవం, వసంతోత్సవ కార్యక్రమాలు శాస్త్రోక్తంగా జరుగుతాయి. ఉదయం 6.00 గంటల నుండి స్వామివారి శోభాయాత్ర గ్రామ తిరువీధి అత్యంత వైభవంగా నిర్వహించబడుతుంది. ఆ రోజున గ్రస్తోదయ చంద్రగ్రహణం సంభవించనున్న నేపథ్యంలో, ఉత్సవం ముగిసిన వెంటనే స్వామివారిని త్వరితగతిన కొండపైకి చేర్చుతారు. ఉదయం 8.00 గంటలకే ఆలయ కవాట బంధనం (ద్వారాల మూసివేత) జరుగుతుంది. " గ్రహణం కారణంగా ఈ నెల 3న స్వామివారి దర్శనాలు నిలిపివేస్తారు . సుప్రభాత సేవతో సహా అన్ని రకాల ఆర్జిత సేవలు రద్దు చేయబడ్డాయి". భక్తులు ఈ విషయాన్ని గమనించవలసిందిగా అధికారులు కోరారు ఈ పవిత్ర ఉత్సవాల్లో భక్తులు మరియు గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొని, స్వామివారి దివ్య దర్శనం పొంది తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని ఆలయ కార్యనిర్వహణాధికారి విజ్ఞప్తి చేశారు.

# బాడీ బిల్డర్ అసోసియేషన్ కమిటీలు తో సమావేశం




విశాఖ ఎడ్యుకేషన్, మార్చ్ 1 మేజర్‌న్యూస్: ఆల్ ఇండియా ఇంటర్ ఆంధ్రా యూనివర్సిటీ బెస్ట్ ఫిజిక్(మెన్ ) కాంపిటీషన్ మార్చ్ 2 నుంచి 4 వరకు జరగనున్న నేపథ్యంలో జిల్లా, రాష్ట్ర బాడీ బిల్డర్ అసోసియేషన్ కమిటీలు తో ఏ యూ ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం లో ఆదివారం జరిగింది. ఏ యూ డైరెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ప్రొఫెసర్ ఎన్ విజయ్ మోహన్ అధ్యక్షతన జరిగిన సమావేశం లో ఈవెంట్ లో న్యాయ ఎంపిక కమిటీ, క్రీడాకారుల పాయింట్స్ నిర్ణయం, క్రమ శిక్షణ, తదితర అంశాలు చర్చించారు. ఈ కార్యక్రమం లో ఏ యూ ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం హెడ్ ప్రొఫెసర్ ఏ పల్లవి, బాడీ బిల్డర్ అసోసియేషన్ సెక్రటరీ డాక్టర్ వై శ్రీనివాసరావు, జాతీయ బాడీ బిల్డింగ్ కోచ్ డాక్టర్ రాతణకర్, జోగా కిరణ్, బాడీ బిల్డర్ అసోసియేషన్ పొందర్ గురునాదరావు, టీ రమణ, తదితరులు ఉన్నారు.

# ఏయూ పురుషుల బెస్ట్ ఫిజిక్ జట్టు ఎంపిక



విశాఖ ఎడ్యుకేషన్, మార్చ్ 1, మేజర్‌న్యూస్: ఆంధ్రవిశ్వవిద్యాలయం పురుషుల బెస్ట్ ఫిజిక్ జట్టు ఎంపిక జరిగింది. మార్చి 2 నుంచి 4 వరకు ఆల్ ఇండియా యూనివర్శిటీ బెస్ట్ ఫిజిక్ పోటీలు ఆంధ్రా యూనివర్సిటీ లో జరుగుతాయని ఏయూ డైరెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఆచార్య ఎన్. విజయమోహన్ తెలిపారు. ఈసందర్భంగా బాడి బిల్డింగ్ పురుషుల యూనివర్శిటీ జట్టును అభినందించారు. ఏయూ వ్యాయామ విద్యావిభాగం హెడ్ ఆచార్య ఎ. పల్లవి మాట్లాడుతూ బెస్ట్ ఫిజిక్ పురుషుల జట్టు పతకాలు సాదించి వర్శిటికి మంచి పేరు తేవాలన్నారు. బెస్ట్ ఫిజిక్ కోచ్ బాక్సింగ్ క్రీడాకారులు పాల్గొన్నారు మేనేజర్ గా డాక్టర్ వై శ్రీనివాసరావు, కోచ్ ఈ వి వి ఎస్ శివ కుమార్ టీ శ్రీనివాస రావు కెప్టెన్ వి జగదీశ్ బుల్లయ్య కాలేజీ, క్రీడా కారులు ఉన్నారు.

## అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్ల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది



విశాఖపట్నం, మార్చి 1, మేజర్‌న్యూస్: ప్రభుత్వం ఆర్థిక కష్టాల్లో ఉన్నా జీతాలు పెంచాం.. గ్రాట్యుటీ అందిస్తున్నాం రాష్ట్రం ఆర్థికంగా కష్టాల్లో ఉన్నా గతంలో ఎన్నడూ లేని విధంగా రెండు సార్లు వారి జీతాలు పెంచడం జరిగింది. అంగన్వాడీలకు ప్రతి నెల 1 వ తేదీన వేతనాలు ఇస్తున్నాం. అంగన్వాడీల గ్రాట్యుటీ కలను నిజం చేస్తూ.. ఆ చెల్లింపుల కోసం 2025 బడ్జెట్‌లోనే రూ.20 కోట్లు కేటాయించాం. టీచర్లు, ఆయాలకు వేసవిలో 15 రోజులు సెలవులిస్తూ నిర్ణయం తీసుకున్నాం.

### - మౌలిక సౌకర్యాల కల్పన

అధికారంలోకి వచ్చిన వెంటనే అంగన్వాడీ కేంద్రాల మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించాం. అంగన్వాడీ కేంద్రాల్లో టీవీలు, ఆర్వో ప్లాంట్లతో తాగునీటి సౌకర్యాలు, మరుగుదొడ్ల నిర్మాణానికి రూ.86.68 లక్షలు విడుదల చేశాం. పాఠాలు చెప్పడానికి వీలుగా చార్టులు, ఆటవస్తువులు, ఇండక్షన్ స్టవ్, నాణ్యమైన వంట పాత్రలు ఇచ్చాం.

### - సమర్థ సేవలకు రూ.75 కోట్లతో స్మార్ట్ ఫోన్లు

58,204 మంది అంగన్వాడీ వర్కర్లు, సూపర్‌వైజర్లు, బ్లాక్ కోఆర్డినేటర్లకు రూ.75 కోట్ల వ్యయంతో 5+ స్మార్ట్‌ఫోన్లు పంపిణీ చేశాం. ఈ స్మార్ట్‌ఫోన్ల ద్వారా గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు వేగంగా, సమర్థవంతంగా సేవలు అందుతున్నాయి.

### - అంగన్వాడీ హాజరు 96 శాతానికి పెంచాం

ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలతో అంగన్వాడీ కేంద్రాల హాజరు 70 శాతం నుంచి 96 శాతానికి పెరిగింది.

### - కొత్తగా 5 వేల సహాయకులు..

మినీ అంగన్వాడీ కార్యకర్తలకు టీచర్లుగా పదోన్నతిలి రాష్ట్రవ్యాప్తంగా 5,000 మినీ అంగన్వాడీ కేంద్రాలను పూర్తి స్థాయి అంగన్వాడీ కేంద్రాలుగా అప్‌గ్రేడ్ చేస్తున్నాం. ఇందులో భాగంగా మినీ అంగన్వాడీ కార్యకర్తలకు టీచర్లుగా పదోన్నతి కల్పించి, పూర్తి స్థాయి జీతాలు అందిస్తాం. అలాగే కొత్తగా 5,000 మంది అంగన్వాడీ సహాయకులను నియమించబోతున్నాం.

### - 9 డిమాండ్లు పరిష్కరించాం

అంగన్వాడీల డిమాండ్లలో తొమ్మిదింటిని ఇప్పటికే పరిష్కరించాం. మరోవైపు వేతనాల పెంపు అంశాన్ని వీలైనంత వరకు అమలు చేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది.

## 10వ వార్డులో జనసేన పార్టీ సభ్యత్వ నమోదు



ఆరిలోవ, మార్చి 1, మేజర్‌న్యూస్: తూర్పు నియోజకవర్గం స్థానిక 10వ వార్డు డైరీ ఫారం వద్ద ఆదివారం పార్టీ సీనియర్ నాయకులు పైడికొండల సునీల్ నాయుడు ఆధ్వర్యంలో జనసేన పార్టీ ఉద్యమి సభ్యత నమోదు కార్యక్రమం నిర్వహించారు. స్థానికులు, యువత, మహిళలు నుండి సభ్యత కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేపడుతున్న ప్రజా కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు, కార్యకర్తలకు అందిస్తున్న ఇన్సూరెన్స్ సదుపాయాలపై ప్రజలకు పూర్తిస్థాయి అవగాహన కల్పించాలని, పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ అధ్యక్షులు బండి రాజా రమేష్, సీనియర్ నాయకులు అన్నం తిరుపతిరావు, కొల్లా సంతోష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్య నిర్వహణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్

- 20 ప్రత్యేక టీమ్స్ తో పర్యవేక్షణ

- శానిటేషన్ సిబ్బంది ఉదయం 5:30 నుంచే విధుల్లో ఉండాలని ఆదేశం



**శ్రీకాకుళం, మార్చి 01 మేజర్ న్యూస్:** నగరంలో పారిశుధ్య నిర్వహణ తీరును స్వయంగా జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక మేధర వీధి, మార్కెట్ ఏరియా , ఇప్పిలి వీధి, చిన్న బజార్, పరిసర ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించారు. డయేరియాను పూర్తిగా అరికట్టేందుకు 20 ప్రత్యేక టీమ్స్ తో పర్యవేక్షణ జరుగుతుందని అందుకు ప్రజలు సహకరించాలని కోరారు. ఈ సందర్భంలో డయేరియాను పూర్తిగా అరికట్టేందుకు ప్రభుత్వం అన్ని చర్యలను తీసుకుంటుండగా కొంతమంది వ్యాపారులు చికెన్ షాపులను తెరవడంపై కలెక్టర్ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. మార్కెట్లో పర్యవేక్షిస్తూ వివిధ వ్యాపారులు తమ వ్యాపారాలు చేయు స్థలాల్లో వేస్టేజ్ గా పడి ఉన్న వ్యర్థాలను ఎందుకు తొలగించలేదని వర్తకులను ప్రశ్నిస్తూ కొన్ని షాపులను మూయించి వేశారు. ఇకపై ఈ విధంగా జరిగినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సచివాలయ సిబ్బందికి మరియు ప్రజలకి మధ్య సమన్వయం ఉండాలనీ, వ్యర్థాలను సేకరించుటకు వచ్చిన పారిశుధ్య కార్మికులకు సహకరించాలని వర్తకులను మరియు ప్రజలను కోరారు. పారిశుధ్య నిర్వహణలో ఎటువంటి లోటుపాట్లు ఉండకూడదని, యుద్ధ ప్రాతిపదికన పూడికతీత, వ్యర్థాల తొలగింపు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పారిశుధ్య కార్మికులకు కేటాయించిన ట్రాక్టర్ మరియు జేసీబీ యంత్రాల సహాయంతో నగరంలో ఎక్కడ కూడా చెత్త కనిపించకుండా చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆవులు తిరిగే ప్రదేశంలో పేడ కనిపించడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇరుకుగా ఉన్న రోడ్లలో చిరు వ్యాపారులు డ్రైనేజీ కాలువకు దగ్గరలో వ్యాపారాలు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. డయేరియా వ్యాప్తి చెందడానికి ఒక్క త్రాగునీరే కారణం కాదని ఆహార వ్యవహారాలు మరియు అపరిశుభ్రతే ప్రధాన కారణమని తెలిపారు. నగరంలో డయేరియా బాధితుల సంఖ్య నిలకడగా ఉందని, భయపడాల్సిన పని లేదని కలెక్టర్ తెలిపారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, మునిసిపల్ శాఖ అధికారులు, సిబ్బంది మరియు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అసలైన స్వచ్ఛభారత్ స్వచ్ఛాంధ్ర ప్రదేశ్ వీధులలోనే ఉంది



**పాతపట్నం మేజర్ న్యూస్: మార్చి 1:** భారతదేశ ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ పిలుపుమేరకు స్వచ్ఛభారత్ కార్యక్రమంలోను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు స్వచ్ఛ్ ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమంలోనూ మీ సహచరులతో కలిసి చీపుర్లు పట్టుకొని ప్రధాన రహదారులపై మీరు చేస్తున్న ఈ కార్యక్రమం చిత్తశుద్ధితో చేసినది కాదు అని ఇది ప్రచార ఆర్భాటం కోసం చేసిన కార్యక్రమముగా భావించవలసి వస్తుంది అని నిజంగా మీకు చిత్తశుద్ధి ఉంటే పాతపట్నంలోని వీధులను పరిశీలిస్తే మీకు తెలుస్తుంది స్వచ్ఛభారత్ స్వచ్ఛ్ ఆంధ్ర ప్రదేశ్ ఎలాగ ఉంటుందో అని శాసనసభ్యుడు మామిడి గోవిందరావు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు సమాజ సేవకుడు ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి శ్రీకాకుళం జిల్లా అధ్యక్షుడు బి నారాయణమూర్తి అన్నారు అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రమైన పాతపట్నంలో అనేక వీధులలో ఉన్న మురికి నీరు కాలువలు పాడైపోయి చెత్త మరియు వ్యర్థాలతో నిండిపోయి ఉండడం వలన మురికి నీరు తోపాటు వర్షపు నీరు కూడా బయటికి పోయే అవకాశం లేక కాలువలలోనే నిలువ ఉండి రహదారుల పైకి వచ్చి నిలువ ఉండడం వలన ప్రజలు వాహనదారులు ఇబ్బందులు పడడంతో పాటు భయంకరమైన దుర్వాసనతో పాటు దోమలు కూడా పెరిగిపోతూ ఉండడం వలన ప్రజలు అనారోగ్యాలకు కూడా గురి అవుతూ ఉన్నారు అని డ్రైనేజీలు లోని చెత్తను తొలగించి బ్లీచింగ్ పౌడర్ లాంటివి వేసి వాటిని కనీసం మరమ్మత్తులు చేపట్టాలని మరియు ప్రజలతోనూ అనేక రకాలు అయిన వాహనాలతోనూ అనునిత్యం రద్దీగా ఉండే ఈ జాతీయ రహదారిపై మూగజీవులు సంచరిస్తూ ఉండడం వలన ప్రజలు వాహనదారులుకూడా ఇబ్బందులు పడడంతో పాటు ప్రమాదాలకు కూడా గురి అవుతూ ఉన్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు పాతపట్నంలో విస్తరిస్తున్న అనేక విధుల్లో కనీస మౌలిక వస్తువులైన రహదారులు తాగునీరు విద్యుత్ దీపాలు లాంటి కనీస వసతులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతూ ఉన్నారు అని చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఫిర్యాదుల ద్వారా కోరినప్పటికీ కూడా కనీసం పట్టించుకోకుండా ఈ సమస్యలు పరిష్కారానికి సరిపోయే నిధులు లేవని అనడం వారి నిర్లక్ష్యానికి ఒక ఉదాహరణగా భావించవలసి వస్తుంది అని అన్నారు పంచాయతీ అభివృద్ధికి గాను వివిధ మార్గాల ద్వారా నిధులు వస్తున్నప్పటికీ కూడా వారు ఈ విధంగా సాకులు చెప్పడం సరికాదు అని అలా అయితే ఆ నిధులు ఎక్కడికి వెళుతున్నాయి అని ప్రశ్నిస్తూ ఒక అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తాము అన్న వారు మాత్రమే అభివృద్ధి చెందారే తప్ప పాతపట్నంలో మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉంది అని అన్నారు ప్రజా సమస్యలు పరిష్కారము మరియు ఈ ప్రాంత అభివృద్దే ధ్యేయంగా శాసనసభ్యుడు మామిడి గోవిందరావు ప్రజా దర్బారులు పేరిట కార్యక్రమాలు నిర్వహిస్తున్న ప్పటికి కూడా నియోజకవర్గ కేంద్రంలోనే ఇటువంటి అనేక సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతూ ఉంటే ఆ కార్యక్రమాలు వారు ఎందుకు నిర్వహిస్తున్నట్లు వాటి వలన ఎవరికి ప్రయోజనం అని ప్రశ్నిస్తూ ఉన్నాను అని ఈ కార్యక్రమాలు ప్రచార ఆర్భాటం కోసం చేసినవి గా భావించవలసి ఉంటుంది అని వీధులలోకి వెళ్లి చూస్తే అసలైన మీ స్వచ్ఛ సామ్రాజ్యం మీకు కనిపిస్తుంది అని బి నారాయణమూర్తి అన్నారు.

# కొత్తూరు తెలుగు దేశానికి జనసేన దెబ్బ



**కొత్తూరు మార్చి 01(మేజర్ న్యూస్ ):** పాతపట్నం నియోజకవర్గం కొత్తూరు మండలం తెలుగు దేశం పార్టీకి మిత్ర పక్షం జనసేన దెబ్బ తగిలింది. రెండు రోజుల క్రితం వైసీపీ నేత బూర్లె శ్రీనివాసరావు జనసేన తీర్థం తీసుకోగా, ఆదివారం కొత్తూరు కు చెందిన దేశం పార్టీ నేతలు జనసేన లోనికి చేరాలని నిర్ణయించారు. అయితే పార్టీ సభ్యత్వం తీసుకోవడం , కండువా కప్పుకోవడం జరగలేదు పెద్దిన అమర్నాద్ స్వగృహం లో మాజీ యంపిటిసి చోడవరపు జోగినాయుడు, లోతుగెడ్డ జనార్ధనారవు, పారాపురం పంచాయితీ కి చెందిన వార్డు మెంబర్ కొర్ర రవి మర్యాద పూర్వకంగా సుడా చైర్మన్ కోరికాన రవికుమార్ , భవానీ దంపతులు కలసి పార్టీ లోనికి ఆహ్వానించారు. వీరితో పాటు పలువురు ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్లు కలిశారు. మాజీ యంపిటిసి చోడవరపు జోగినాయుడు, లోతుగెడ్డ జనార్ధనరావు, తదితర నేతలు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో వైసీపీ నుండి దేశం పార్టీలో చేరారు. వారు మాట్లాడుతూ తాము దేశం పార్టీలో చేరిన ఎమ్మెల్యే కనీసం పట్టించుకోవడం లేదని, అందువలన జనసేన లో చేరాలని నిశ్చయించుకొన్నట్లు వారు తెలిపారు. పారాపురం వార్డు మెంబర్ కొర్రరవి మాట్లాడుతూ వార్డు మెంబర్ గా మూడు సార్లు గెలిచానని తమకు పార్టీ లో గుర్తింపు లేనందువల్ల జనసేన లో చేరాలని నిశ్చయించామని అన్నారు. అనంతరం సిర్సువాడ , బమ్మిడి సర్పంచ్ లను కలిశారు. ఇది ఇలా ఉండగా మండల తెలుగుదేశం పార్టీపై కొత్తూరు నేతలు కొంత అసంతృప్తి వ్యక్తం చేయడం గమనార్హం.




# అసిరితల్లి ఉత్సవాల్లో కృష్ణ చైతన్య



**నరసన్నపేట మార్చి 1 మేజర్ న్యూస్:** పోలాకి మండలం గంటపేట గ్రామంలో శ్రీ అసిరితల్లి అమ్మవారు ఆలయం వార్షికోత్సవ సందర్భంగా అమ్మవారిని దర్శించుకున్న యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య . అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ముద్దాడ బైరాగి నాయుడు, మండల అధ్యక్షులు కణితి కృష్ణారావు, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు కల్లేపల్లి లక్ష్మణరావు,మండల యూత్ అధ్యక్షులు రెంటికోట త్రినాధరావు , ఎంపిటిసి తూలుగు అశోక్, పాణిగ్రహి, సంతు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సిర్ల పోతన్న ని దర్శించుకొన్న బీజేపి జిల్లా సారధి సిరిపురం



**కొత్తూరు మార్చి 01(మేజర్ న్యూస్ )** కొత్తూరు మండలం నివగాం జామి యాత్రలో సిర్ల పోతన్న ను ఆదివారం భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు సిరిపురం తెజేశ్వరరావు తన అనుచరులతో దర్శించుకొన్నారు. ఆలయ నిర్వాహకులు ఆయనకు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అంతకు ముందు మాజీ యంపిటిసి టంకాల రమణారావు ఆహ్వానం మేరకు సిరిపురం ఆయన ఇంటికి మర్యాద పూర్వకంగా కలిశారు. కొద్దిసేపు స్థానిక సమస్యలు పై చర్చించి ఆయన దృష్టికి తీసుకొని వెళ్లారు. గ్రామస్తులు యువత సిరిపురం కు ఘనంగా స్వాగతం పలికారు. ఆలయ కమిటీ సభ్యులు సిరిపురం కు శాలువ తో కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు బూరాడ భాస్కర రావు, టంకాల రమణారావు , టంకాల వేణుగోపాల్ , జిల్లా కార్యదర్శి కాపల దమయంతి,వలు రౌతు ప్రసాదరావు, సత్యవతి , అప్పలరాజు, ఆగతముడి దుర్గారావు, గణేశ్వరరావు , సుంకు ప్రసాదరావు , ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీలోకి వంద గిరిజన కుటుంబాలు చేరిక

**– మంత్రి గుమ్మడి సంధ్యారాణి సమక్షంలో**



**పాచిపెంట, మార్చి 1, మేజర్‌న్యూస్:** రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రివర్యులు గుమ్మడి సంధ్యారాణి సమక్షంలో పాచిపెట మండలం రాయి గుడ్డి వలస పంచాయతీ పరిధిలోని వంద గిరిజన కుటుంబాలు ఆదివారం చేరినట్లు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గూడెపు యుగంధ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని మంత్రి గుమ్మడి సంధ్యారాణి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి సంధ్యారాణి మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం ప్రజలకు మంచి పాలన అందించేందుకు కట్టుబడి ఉందని అన్నారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి, యువత భవిష్యత్తు బాగుండేలా నిర్ణయాలు తీసుకోవడమే టిడిపి ప్రభుత్వ ముఖ్య లక్ష్యం అని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ప్రజలు గట్టి నమ్మకంతో టిడిపి లోకి చేరుతున్నారని తెలిపారు. అనంతరం మండల టిడిపి నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, గిరిజన గ్రామాల పెద్దల సమక్షంలో టిడిపి పార్టీలోకి చేరిన గిరిజన కుటుంబాలు కార్యకర్తలకు కండువాలు కప్పి వారిని సాదరంగా ఆహ్వానించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాలూరు మార్కెట్ కమిటీ చైర్మన్ ముఖి సూర్యనారాయణ, కోరిపల్లి సురేష మరియు టిడిపి నాయకులు కార్యకర్తలు గిరిజనులు పాల్గొన్నారు.

# గ్రంథాలయాలను విద్యార్థులు వినియోగించు కోవాలి

**– గ్రంథాలయంలో విద్యార్థులకు ఆటల పోటీలు – గ్రంథాలయ నిర్వాహకులు నల్ల మధుసూదనరావు**



**గరుగుబిల్లి, మార్చి 1, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని శాఖా గ్రంథాలయంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఆదేశాల మేరకు ఆదివారం చదవడం మాకిష్టం కార్య క్రమంను నిర్వహించారు. ఈసందర్భంగా చదవడం మాకిష్టం కార్య క్రమంతో పాటు విద్యార్థులకు ఆటల పోటీలను నిర్వహించారు. అనంతరం శాఖా గ్రంథాలయం నిర్వాహకులు నల్ల మధుసూదనరావు మాట్లాడుతూ గ్రంథాలయాల్లో విద్యా ర్థులకు ఉపయోగపడే పలురకాల పుస్తకాలు ఉన్నాయని వీటిని చదువుకోవాలని కోరారు. పోటీ పరీక్షలకు ఉపయోగ పడే పుస్తకాలు సిద్ధంగా ఉన్నాయన్నా రు.గ్రంథాలయములో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఆదేశాలు మేరకు నిర్వ హిస్తున్న చదవడం మాకిష్టం కార్యక్రమమును విజయవంతంగా నిర్వహించడంతో పాటు విద్యా ర్థులకు ఆటలపోటీలు తోపాటు చదువుపై ఆసక్తి కలిగిం చేలా పలు కార్యక్రమాలు నిర్వహిం చడం జరిగిందన్నారు.చదవడం మాకిష్టం కార్యక్రమంలో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారని గ్రంథాలయ నిర్వాహకులు మధు సూదనరావు తెలిపారు.ఈకార్యక్ర మంలో అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# పార్వతీపురం / మన్యం జిల్లా



## అంగన్వాడీ సంక్షేమానికి సమస్యలుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంటాం

**– నియోజకవర్గం ఎమ్మెల్యే బోనెల విజయచందర్**



పార్వతీపురం, మార్చి 1, మేజర్ న్యూస్: పార్వతీపురం నియోజకవర్గ ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్లు, సూపర్వైజర్లు సిబ్బంది సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని తెలిపారు.గతంలో ఎన్నడూ లేని విధంగా చరిత్రలో తొలిసారిగా రెండు సార్లు అంగన్‌వాడీ వేతనాలు పెంచిన ఘనత ప్రస్తుత ప్రభుత్వానిదేనని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయడానికి ప్రభుత్వం నిరంతరంకృషిచేస్తోందన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే అంగన్‌వాడీ కేంద్రాల మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించి, రాష్ట్రవ్యాప్తంగా తాగునీటి సౌకర్యాలు మరియు మరుగుదొడ్ల నిర్మాణానికి నిధులు విడుదల చేసి, ప్రతి కేంద్రానికి ప్రత్యేకంగా కేటాయింపులు చేసినట్లు వివరించారు.ప్రతి నెల ఒకటో తేదీన వేతనాలు అందేలా చర్యలు తీసుకుని, జీతాల ఆలస్యానికి పూర్తిగా చెక్ పెట్టిన ప్రభుత్వం ఇదేనని తెలిపారు. వేలాది మంది అంగన్‌వాడీ సిబ్బందికి 5+ స్మార్ట్‌ఫోన్లు అందించి, గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు మరింత వేగంగా మరియు సమర్థవంతంగా సేవలు అందేలా వ్యవస్థను బలోపేతం చేసినట్లు చెప్పారు.అంగన్‌వాడీ కేంద్రాల్లో హాజరు శాతం గణనీయంగా పెరగడం ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని పేర్కొన్నారు. ఏళ్ల తరబడి ఎదురుచూసిన గ్రాట్యుటీ సమస్యను పరిష్కరించి, బడ్జెట్‌లో ప్రత్యేకంగా నిధులు కేటాయించి అమలు దిశగా ముందడుగు వేసినట్లు తెలిపారు.కేంద్రాలకు టీవీలు, ఆర్‌ఓ యంత్రాలు, మరుగుదొడ్ల సదుపాయం, ఆటవస్తువులు, బోధన సామగ్రి, ఇండక్షన్ స్టవ్‌లు మరియు నాణ్యమైన వంట పాత్రలు అందించినట్లు వెల్లడించారు. అదనంగా 5,000 మినీ అంగన్‌వాడీ కేంద్రాలను పూర్తిస్థాయి కేంద్రాలుగా అప్‌గ్రేడ్ చేసి, మినీ కార్యకర్తలకు పదోన్నతులు ఇవ్వడంతో పాటు పూర్తి స్థాయి వేతనాలు అందించే చర్యలు చేపట్టినట్లు చెప్పారు. కొత్తగా అంగన్‌వాడీ సహాయకుల నియామక ప్రక్రియ కూడా చేపడుతున్నామని తెలిపారు. అంగన్‌వాడీలు ప్రతిపాదించిన డిమాండ్లలో అనేకాన్ని ఇప్పటికే పరిష్కరించామని, వేతనాల పెంపు అంశాన్ని కూడా సాధ్యమైనంత త్వరగా అమలు చేసే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే గారు స్పష్టం చేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సవాళ్లతో ఉన్నప్పటికీ, ఉద్యోగుల సంక్షేమమే ప్రభుత్వానికి ప్రాధాన్యమని ఆయన పేర్కొన్నారు.

# పి హెచ్ సి ఆధ్వర్యంలో ప్రతి నెల ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహణ

**– ఉచిత కంటి వైద్య శిబిరంను ప్రజలు వినియోగించుకోవాలి**

**– వైద్యాధికారి డాక్టర్ ఎన్ ఎం కె తిరుమలప్రసాద్ – ఉచితంగా కంటి ఆపరేషన్ లు డాక్టర్ తిరుమలప్రసాద్ – కంటి వైద్య నిపుణులు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో తనిఖీలు**





**గరుగుబిల్లి, మార్చి 1, మేజర్‌న్యూస్:** మండల కేంద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆయా గ్రామాల ప్రజలు ప్రతినెల నిర్వహి స్తున్న ఉచిత కంటి వైద్య శిబిరము ను వినియోగించు కోవాలని ప్రాథ మిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎన్ ఎం కె తిరుమలప్రసాద్ పేర్కొన్నారు.గరుగుబిల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆదివారం కంటి వైద్య నిపుణులు టి శ్రీనివాసరావు తో కలిసి స్థానిక విలేకరులతో మాట్లాడారు.జిల్లా అందత్వ నివా రణ కార్యక్రమంలో భాగంగా ఆప్తా ల్మిక్ అధికారి టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని కంటి ఆసుపత్రిలో కంటి తనిఖీలు నిర్వహించిన అనంతరం కంటి ఆపరేషన్ ల నిమిత్తం గుర్తిం చిన వారిని మందిని పుష్పగిరి కంటి ఆసు పత్రికి సోమవారం తరలించా రు.అదేవిధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆయా గ్రామాల లో ఎక్కువ మంది ఉంటే ఆగ్రామ ములోనే ఉచిత కంటి వైద్య శిబిర మును ఏర్పాటు చేసి తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని డాక్టర్ తిరుమలప్రసాద్ వెల్లడించా రు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గరుగుబిల్లి,పెద్దూరు, రావుపల్లి, కొత్తపల్లి బురదవెంకటా పురం,కొత్తూరు, శివ్వాం, గొట్టివలస, తులసిరామినాయుడువలస, మరుపెంట ,సాంబన్నవలస తదితర గ్రామాలకు చెందిన ప్రజలు ఉచిత కంటి వైద్య శిబిరాలను వినియోగిం చుకోవాలని కోరారు.కంటి వైద్య శిబిరంలో భాగముగా ఆపరేషన్ లు చేయించుకున్న వారికి రవాణా సౌకర్యంతో పాటు ఉచితంగా మందులు అందజేయడం జరుగు తుందని తెలిపారు.ప్రతి నెల నిర్వ హిస్తున్న ఉచిత కంటి వైద్య శిబి రమును ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆయా గ్రామాల ప్రజలు వినియోగించుకోవాలని డాక్టర్ తిరుమలప్రసాద్ తో పాటు, కంటి వైద్య నిపుణులు టి శ్రీనివాసరావు లు కోరారు.

# అంగన్వాడీ ఉద్యోగులకు అండగా కూటమి ప్రభుత్వం

**– కురుపాం ఎం ఎల్ ఏ మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి – అంగన్వాడీ ఉద్యోగుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది – అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను అమలుకు నిరంతర కృషి – ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి**



**గరుగుబిల్లి, మార్చి1, మేజర్‌న్యూస్:** మునుపేన్నడు లేని విధంగా చరిత్రలోనే తొలిసారిగా రెండు సార్లు అంగన్వాడీ వేతనాలు పెంచిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడుకే దక్కుతుందని... అదే విధంగా అంగన్వాడీ కార్య కర్తలు, హెల్పర్లు, చిరు ఉద్యోగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని కురుపాం నియోజ కవర్గం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి పేర్కొన్నారు.ఈమేరకు ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావే శంలో కురుపాం నియోజకవర్గం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి మాట్లా డారు.ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడు ఎన్నికల సమ యంలో అంగన్వాడీలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయడానికి కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని వెల్లడించారు.అధికారం లోకి వచ్చిన వెంటనే అంగన్వాడీ కేంద్రాల మౌలిక సదుపాయాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిం దన్న విషయమును ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి గుర్తు చేశారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ కేంద్రాల్లో తాగునీటి సౌకర్యాలు, మరుగుదొడ్ల నిర్మాణానికి 86.68 లక్షల రూపాయలు విడుదల చేసి, ఒక్కో కేంద్రానికి ప్రత్యేకంగా నిధులు కేటాయించడంతోపాటు అంగన్వాడీ లకు ప్రతి నెల ఒకటో తేదీన వేత నాలు అందేలా చర్యలు తీసుకుని, జీతాల ఆలస్యానికి శాశ్వతంగా చెక్ పెట్టడం జరిగిందన్నారు.కూటమి ప్రభుత్వం 58,204 మంది అంగ న్వాడీ వర్కర్లు, సూపర్‌వైజర్లు, బ్లాక్ కోఆర్డినేటర్లకు రూ.75 కోట్ల వ్యయం తో 5 జి స్మార్ట్‌ఫోన్లు అందించడం జరిగిందన్నారు.ఈస్మార్ట్ ఫోన్లు ద్వారా గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు మరింత వేగంగా, సమర్థవంతంగా సేవలు అందుతు న్నాయన్నారు.అంగన్వాడీ కేంద్రాల హాజరు 70 శాతం నుంచి 96 శాతా నికి పెరగడం కూటమి పాలనకు వచ్చిన ప్రత్యక్ష ఫలితమని ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి వెల్లడించా రు.ఏళ్ల తరబడి అంగన్వాడీలు ఎదురుచూసిన గ్రాట్యుటీ కలను కూటమి ప్రభుత్వం నిజం చేసింద న్నారు.గ్రాట్యుటీ చెల్లింపుల కోసం 2025 ఆంధ్రప్రదేశ్ బడ్జెట్‌లోనే రూ.20 కోట్లు కేటాయించడం జరిగిందని చెప్పారు.అధికారంలోకి వచ్చిన 9 నెలల్లోనే అంగన్వాడీలకు అండగా కూటమి ప్రభుత్వం అంగన్వాడీ సెంటర్ లకు టి వీలు , ఆర్ ఓ ప్లాంట్ లు, టాయిలెట్ సౌకర్యం, టీచర్లు, ఆయాలకు వేసవిలో 15 రోజులు సెలవులు, ఆటవస్తువులు,పాఠాలు చెప్పడానికి వీలుగా చార్టులు, ఇండక్షన్ స్టవ్, నాణ్యమైన వంట పాత్రలు ఇవ్వడం జరిగిందని తెలిపారు.రాష్ట్ర వ్యాప్తం గా 5,000 మినీ అంగన్వాడీ కేంద్రా లను పూర్తి స్థాయి అంగన్వాడీ కేంద్రాలుగా కూటమి ప్రభుత్వం అప్‌గ్రేడ్ చేయడం జరిగిందని పేర్కొన్నారు.ఇందులో భాగంగా మినీ అంగన్వాడీ కార్యకర్తలకు టీచర్‌గా పదోన్నతి కల్పించి, పూర్తి స్థాయి వేతనాలు అందించడం జరుగుతుందన్నారు.అలాగే కొత్తగా 5,000 మంది అంగన్వాడీ సహాయ కులను నియమించడం జరుగు తుందన్నారు.అంగన్వాడీలు ప్రతి పాదించిన డిమాండ్లలో 9 డిమాం డ్లను ఇప్పటికే కూటమి ప్రభుత్వం పరిష్కరించిందన్నారు.వేతనాల పెంపు అంశాన్ని కూడా వీలైనంత వరకు అమలు చేసే దిశగా ప్రభు త్వం కృషి చేస్తోందన్నారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితి క్లిష్టంగా ఉన్నప్పటికీ, ఉద్యోగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత ఇస్తోందన్నారు.ప్రతి నెల ఒకటో తేదీననే వేతనాలు చెల్లిస్తూ ఉద్యో గులకు భరోసాగా నిలుస్తున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి స్పష్టం చేశారు.గత ప్రభుత్వం నిర్వా హకం వల్ల రాష్ట్ర ఆర్థిక రంగాన్ని దివాళ తీసిందన్నారు.వారు చేసిన అప్పులకు రాష్ట్రానికి వస్తున్న ఆదా యంతో పాటు ఇంకా అప్పులు తెచ్చి వడ్డీలు కట్టాల్సిన పరిస్థితి నేడు రాష్ట్రంలో ఉందని ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి పేర్కొన్నా రు.

## నేటి నుంచి శ్రీ రాధా గోవిందస్వామి డోలోత్సవం



**మెలియాపుట్టి. మార్చి 01. మేజర్ న్యూస్.:**మెలియాపుట్టి కేంద్రంలో ఉన్న శ్రీ రాధా గోవిందస్వామి ఈనెల మార్చి 2వ తేదీ నుంచి 9 వ తేదీ వరకు డోలోత్సవాలు జరగనున్నాయి.ఈ మేరకు దేవాదాయశాఖ అధికారులు ఏర్పాట్లు చేశారు. డోలోత్సవాల్లో భాగంగా 2వ తేదీ రాత్రి కామాదహనం(మఖ),3వ తేదీ డోలో ఉత్సవ్, పంచాంగ శ్రవణం,4వ తేదీన చక్ర తీర్ధ స్నానం(మహేంద్ర తనయ నదిలోస్నానాలు),5వ తేదీ నుండి 9 తేదీ వరకు, స్వామి వారి దర్శనం తో పాటు డోలోత్సవాలు ఘనముగా జరగనున్నాయి. ఇందుకు సంబంధించి ఇప్పటికే ఏర్పాట్లు పూర్తిచేశారు.

## దయా గుణం కలిగి ఉండాలి



**పలాస, మార్చి 1, మేజర్ న్యూస్:**మానవ జీవితంలో అలవర్చుకోవాల్సిన ఉత్తమ గుణాలలో దయాగుణం ఒకటని కనుక ప్రతి విద్యార్థిలో అటువంటి గుణం కలిగి ఉండాలని పలాస మండలం రామకృష్ణాపురం శ్రీ సత్య సాయి విద్యా విహార్ ట్రస్ట్ చైర్మన్ మల్లా రామేశ్వరరావు కోరారు.భగవాన్ శ్రీ సత్య సాయి బాబా తన అవతార దివ్య సందేశాలలో ఒక్కటిగా చెప్పుకునే అందరిని సేవించు అందరినీ ప్రేమించు అనే దివ్య సందేశానికి కట్టుబడి సత్య సాయి విద్యా విహార్ విద్యార్థులు గత పది సంవత్సరాల నుండి వాళ్ళ పాకెట్ మనీ లో కొంత మిగుల్చుకుని,ప్రతినెల 1వ తేదీన నారాయణ సేవ చేస్తున్నారు.అందులో భాగంగా ఆదివారం కాశీబుగ్గ రైల్వే కాలనీ లోగల శ్రీ శిరిడి సాయిబాబా మందిరం వద్ద ఉన్న నారాయణలకు ఆహార ప్రసాదం పొట్లాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో నారాయణ సేవ ఇన్చార్జ్ దాలేసు తోపాటు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## నిలిచిన మురుగు నీటితో అవస్థలు



**నరసన్నపేట మార్చి 1 మేజర్ న్యూస్:** నరసన్నపేట మేజర్ పంచాయతీ శ్రీరామనగర్ 3వ వీధి తూర్పు, పడమర కూడలి వద్ద ఉన్న గ్రామపంచాయతీ మురుగునీటి కాలువ గత కొన్ని నెలలుగా పూడిక తీత పనులు నిర్వహించకపోవడం వల్ల మురుగునీరు నిలిచి దుర్గంధం వ్యాప్తి చెందుతుందని, దోమల వ్యాప్తి అధికంగా ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామపంచాయతీ అధికారులకు పలుమార్లు విజ్ఞప్తి చేసిన ఎటువంటి చర్యలు చేపట్టడం లేదని తెలియజేశారు. ప్రజా ఆరోగ్యం దెబ్బ తినకుండా చర్యలు చేపట్టాలని, డయేరియా వంటి వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉందని తమ సమస్యపై ఇప్పటికైనా అధికారుల చర్యలు చేపట్టాలని వీధి వాసులు విజ్ఞప్తి చేస్తున్నారు..

## పరిసరాల శుభ్రతతో సంపూర్ణ ఆరోగ్యం



**ఆమదాలవలస, మార్చి 1, మేజర్ న్యూస్:** పరిసరాలను పరిశుభ్రతగా ఉంచుకోవడం వలన ఆరోగ్యవంతంగా జీవించవచ్చునని ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ తెలిపారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద గ్రామ పంచాయతీలకు స్వచ్ఛభారత్ పథకం కింద ప్రభుత్వం అందించే పుష్కాట్ ప్రారంభించడంతో పాటు చెత్త సేకరణకు ఉపయోగించే తోపుడుబళ్లను పంచాయతీలకు ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛభారత్ లక్ష్యంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ముందుకు నడుస్తున్నాయని అందులో భాగంగా పంచాయతీల్లో పారిశుధ్య పనులు నిర్వహణ కోసం చెత్త సేకరణ కోసం పుష్కట్ తో పాటు తోపుడు బళ్లను అందిస్తున్నట్టు తెలిపారు.గ్రామాల్లో పారిశుధ్యం లోపించకుండా సకాలంలో పారిశుధ్య పనులు చేపట్టాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నూకరాజు అన్నెపు భాస్కర రావు గ్రామ సర్పంచులు ఎంపీటీసీలతో పాటు ఎంపీడీవో బి.రామమోహన రావు పంచాయతీ విస్తరణ అధికారి గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

## విస్తరణ పనులు త్వరగా పూర్తి చేయండి



**- శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్**

**శ్రీకాకుళం మార్చి 1 మేజర్ న్యూస్ :**డే నైట్ ఆముదాలవలస రోడ్డు విస్తరణ పనులు త్వరగా పూర్తి చేయాలని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అధికారులను ఆదేశించారు. ఆదివారం సాయంత్రం శ్రీకాకుళం కాంప్లెక్స్ దరి, జిల్లా కోర్టు పరిసరాలలో రోడ్డు విస్తరణ పనులను ఎమ్మెల్యే శంకర్ పరిశీలించారు. విస్తరణ పనులను త్వరగా పూర్తిచేసి, అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. రోడ్డు వెడల్పు పనులు ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని పేర్కొన్నారు. ఆర్ అండ్ బి ఇంజనీర్లు, ఎలక్ట్రికల్ ఏ డి, స్థానిక కూటమి నాయకులు, గుత్తేదారులు, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## కిడ్నీ రోగులకు పూర్తిస్థాయి వైద్య సేవలు అందించాలి



**- ప్రభుత్వం కిడ్నీ రీసెర్చ్ కేంద్రాన్ని ప్రారంభించాలి.- ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక ప్రధాన కార్యదర్శి అజశర్మ.**

**పలాస, మార్చి 1, మేజర్ న్యూస్ప:**లాస కిడ్నీ రీసెర్చ్ కేంద్రం లో గల రోగులకు పూర్తిస్థాయి వైద్య సేవలు అందించాలని,ప్రభుత్వం కిడ్నీ రీసెర్చ్ కేంద్రాన్ని వెంటనే ప్రారంభించాలని, ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక ప్రధాన కార్యదర్శి అజశర్మ ప్రభుత్వాన్ని కోరారు.పలాస కిడ్నీ ఆసుపత్రిని ఆదివారం ఆయన సందర్శించారు. అనంతరం ఆసుపత్రి సేవల పై రోగులకు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పలాస కిడ్నీ ఆసుపత్రిని అన్ని విధాలా అభివృద్ధి లోకి తీసుకురావాలన్నారు.ఉద్దాన ప్రాంతాన్ని పట్టిపీడిస్తున్న కిడ్నీ వ్యాధి నిర్మూలనకు ప్రభుత్వమే కిడ్నీ రీసెర్చ్ ప్రారంభించాలని డిమాండ్ చేశారు.అంతర్జాతీయ నిపుణుల సహకారంతో పరిశోధన జరపాలన్నారు.గతంలో ఒకసారి ప్రయత్నం చేసి మధ్యలో ఆపేసారని, పలాస కేంద్రంగా రీసెర్చ్ సిబ్బందిని నియమించి పూర్తి స్థాయిలో పరిశోధన జరపాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం విడుదల చేసిన రెండు ఉత్తర్వులులో 59 మంది డాక్టర్ లు నియమించాల్సి ఉండగా 18 మంది డాక్టర్ లను మాత్రమే నియమించారని,తక్షణమే మిగిలిన డాక్టర్లు, సిబ్బందిని నియమించాలని డిమాండ్ చేశారు.కిడ్నీ రోగులకు భోజనం ఇస్తున్నప్పటికి రోగులతో ఉన్న సహాయకులకు భోజనం ఎందుకు పెట్టడం లేదని ప్రశ్నించారు.రెండు వందల పడకల ఆసుపత్రి అయినప్పటికీ వంద పడకలే ఉండడం వల్ల పూర్తి స్థాయిలో రోగులకు వైద్య సేవలు అందడం లేదన్నారు.ఇంత పెద్ద ఆసుపత్రిలో అంబులెన్స్ అందుబాటులో లేదన్నారు.ఆసుపత్రి బస్సు పోయింట్ కి దూరంగా ఉందని,కిడ్నీ పేషెంట్స్ ఆసుపత్రికి వచ్చి,వెళ్లేందుకు ఎలక్ట్రికల్ వెహికిల్ సౌకర్యం ఏర్పాటు చేయాలని కోరారు.ఈ పర్యటనలో ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక నాయకులు పి ధర్మారావు,కె మణికుమార్,సీఐటీయూ నాయకులు యన్ గణపతి తదితరులు పాల్గొన్నారు.

## ఎరువులు అందలేదని నిలదీసిన సర్పంచులు

**జలుమూరు,మార్చి 1, మేజర్ న్యూస్:** స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం ఆదివారము మండలాధ్యక్షులు వాన గోపి అధ్యక్షతన జరిగినట్టు ఎంపీడీవో బంట్రోతు చిన్నమ్మడు పేర్కొన్నారు. వ్యవసాయ శాఖపై ఏవో రవికుమార్ గుగ్గిలి సర్పంచ్ ప్రతినిధి కూర్మారావు మా సచివాలయ పరిధికి మీరు సక్రమంగా ఎరువులు ఎందుకు అందజేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు దానికి అతను దగ్గర సమాధానం లేకపోగా వెనుతిరిగి కూర్చుని పోయారు. అదేవిధంగా శ్రీముఖలింగం ఎంపీటీసీ కరుకోల హరి ప్రసాదరావు ఈ ఎరువులు సమస్యపై మాట్లాడారు. వంశధార కాలువలకు సంబంధించి బసి వలస సర్పంచి బుద్దల శ్రీనివాసరావు మా రవి పంటకు మీరు అందజేయకపోవడం వల్ల 20 నుండి 25 ఎకరాలు నీరు లేక ఎండిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ శాఖకు సంబంధించిన అధికారులు ఎవరూ రాలేదు. ఆర్డబ్ల్యూజేఈ కు సంబంధించి పెద్దదుగా0 సర్పంచి ప్రతినిధి భాస్కరరావు తమ గ్రామానికి ఇంటింటి కొళాయి 95శాతం వేసినట్లు, వాల్సు వేసి, వాటర్ విడుదల చేస్తే మాకు సమస్య తీరిపోతుందని తెలిపారు. ఇంటింటి కొళాయిలు వేయడం వల్ల రోడ్లు పోయాయి. వాటిని వేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ప్రతినిధి మెండ రాంబాబు, డిస్ట్రిబ్యూటర్ చైర్మన్ కింజరాపు సత్యనారాయణ, పిఎసిఎస్ అధ్యక్షులు వెలమల చంద్రభూషణరావు, దుంగ స్వామి బాబు, ఏవో రఘు, వివిధ శాఖలకు




సంబంధించిన అధికారులు, ఎంపీటీసీ భారతి, సర్పంచులు పంచిరెడ్డి రామచంద్రరావు, పీస పద్మావతి, రమణ, సర్పంచి ప్రతినిధి బగ్గు గోవిందరావు, వైద్యాధికారులు గొలివి సుజాత, పొన్నాన గురునాథరావు, ప్రసన్న లక్ష్మి, మండల ఇంజనీర్ శ్రీధర్, ఎలక్ట్రికల్ ఏఈ సూర్యారావు తదితరులు పాల్గొన్నారు.

## నార్కోటిక్ డాగ్ తో షాపులు తనిఖీ



**మెలియాపుట్టి. మార్చ్01. మేజర్ న్యూస్.:**మెలియాపుట్టి మండలంలోని చాపర ,మెలియాపుట్టి గ్రామాలలో అన్ని షాపులలో నార్కోటిక్ డాగ్ తో ఆదివారం తనిఖీలు నిర్వహించామని ఎస్ ఐ. మహమ్మద్ అమిర్ అలీ అన్నారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాలు షాపులలో ఉన్నాయా లేదా అని నార్కోటిక్ డాగ్ తో శోధన చేస్తున్నట్టు తెలిపారు. షాపులలో గంజాయి ఇతర మత్తు పదార్థాలు విక్రయించరాదని, విక్రయించినట్టయితే వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఎస్సై మహమ్మద్ అమీర్ ఆలీ హెచ్చరించారు.

## శ్రీ జ్ఞాన జ్యోతిలో అలరించిన సైన్స్ సంబరాలు



**నరసన్నపేట మార్చి 1 మేజర్ న్యూస్:** నరసన్నపేట మారుతి నగర్ రెండవ వీధిలోని శ్రీ జ్ఞాన జ్యోతి పాఠశాలలో అంగరంగ వైభవంగా సైన్స్ వారోత్సవాలు నిర్వహించారు. విద్యార్థినీ, విద్యార్థులు శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం గురించి వివిధ ప్రయోగాలను తయారుచేసి ప్రదర్శించిన తీరు పలువురిని ఆకర్షించింది. ఈ ప్రదర్శనలను విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు తిలకించి ఆనందం వ్యక్తం చేశారు. చివరి రోజున విద్యార్థులకు సైన్స్ ప్రతిభా పరీక్షలను, డిబేటింగ్ నిర్వహించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. సైన్స్ మానవ జీవితంలో అందించిన ప్రగతి, ఉపయోగాలను విద్యార్థులకు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు వివరించారు. పాఠశాలలో సైన్స్ బోధించిన విద్యార్థులకు పాఠశాల యాజమాన్యం ఘన సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులతో పాటు యాజమాన్య ప్రతినిధులు వెలమల భాస్కరరావు, బోర రామారావు, పాగోటి లక్ష్మి, తర సత్యనారాయణ పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర వాహనాల పంపిణీ



**జలుమూరు, మార్చి 1,మేజర్‌న్యూస్:**మండలంలోని మండల పరిషత్ కార్యాలయం వద్ద స్వర్ణాంధ్ర– స్వేచ్ఛాంధ్ర వాహనాలను (12 పుష్ కార్ట్స్ ను ) అందజేసినట్లు ఎంపీడీవో బి చిన్నమ్మడు ఆదివారం తెలిపారు. ఈ వాహనాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ వాన గోపి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ప్రతినిధి మెండ రాంబాబు, డిస్ట్రిబ్యూటర్ చైర్మన్ కింజరాపు సత్యనారాయణ, ఏవో రఘు, అధికారులు, సర్పంచులు పంచిరెడ్డి రామచంద్రరావు పీస పద్మావతి, నాయకులు బగ్గు గోవిందరావు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## మండల స్థాయి ప్రతిభా పరీక్ష పోటీలు



**నందిగాం : మార్చి 01 మేజర్ న్యూస్** :జాతీయ సైన్స్ డే నీ ప్రముఖ వైద్యుడు డా బాలకృష్ణ ఆధ్వర్యంలో శనివారం మండల స్థాయి సైన్స్ ప్రతిభా పోటీలు సైన్స్ దినోత్సవం సందర్భంగా స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో కాశీబుగ్గకి చెందిన సాయి శ్రీనివాస మల్టీ స్పెషాలటీ ఆసుపత్రి ఆధ్వర్యం లో పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో వివిధ పాఠశాలలకి చెందిన 50 జట్లు పాల్గొనగా జేతలకు బహుమతులను డాక్టర్ బాలకృష్ణ ప్రదానం చేశారు. ఈ కార్య క్రమంలో ఎంఈవోలు జి.నరసింహులు, చిన్నారావు, ప్రధానో పాధ్యా యురాలు కె. హేమలత పలువుడు విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## మొక్కలతో పర్యావరణ పరిరక్షణ



**ఆమదాలవలస, మార్చి 1, మేజర్ న్యూస్ :**మొక్కలతో పర్యావరణాన్ని పరిరక్షించుకోవచ్చునని ఆమదాలవలస ఎమ్మెల్యే, పీయూసీ చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. ఆమదాలవలస మున్సిపాలిటీ పరిధిలోని బీఆర్ నగర్ పార్కులో ఆదివారం మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. వాతావరణ మార్పుల ప్రభావాన్ని తగ్గించేందుకు ప్రతి ఇంటా కనీసం ఒక మొక్క నాటాలని ప్రజలకు పిలుపునిచ్చారు. పట్టణాల్లో పెరుగుతున్న కాలుష్యాన్ని తగ్గించేందుకు పార్కులు, రహదారుల వెంట విస్తృతంగా మొక్కలు నాటడం చేపట్టాలని అధికారులకు సూచించారు.మొక్కలు నాటి వాటిని సంరక్షించడం బాధ్యతగా తీసుకోవాలన్నారు.పర్యావరణ పరిరక్షణ దిశగా ఆమదాలవలసలో ఇటువంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధ్యక్షులు మొదలవలస రమేష్, జనసేన నియోజకవర్గ ఇన్చార్జి పేడాడ రామ్మోహన రావు, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తమ్మినేని గీత, మాజీ వైస్ చైర్ పర్సన్ కూన వెంకట రాజ్యలక్ష్మి, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## గురుకుల ప్రవేశ పరీక్ష ప్రశాంతం



**నరసన్నపేట మార్చి 1 మేజర్ న్యూస్ :** నరసన్నపేట మండలం తామరపల్లి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సెంటినరీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో ప్రవేశ పరీక్ష ఆదివారం ప్రశాంతంగా ముగిసింది. 5వ తరగతి ప్రవేశ పరీక్షకు 88 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా 72 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఇంటర్ జనరల్ ప్రవేశ పరీక్షకు 141 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా 114 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఐఐటి నీట్ ప్రవేశపరీక్షకు 33 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా 21 మంది విద్యార్థులు హాజరైనట్లు ప్రిన్సిపల్ కృష్ణ తారా తెలియజేశారు. సాయంత్రం నిర్వహించిన ఐఐటి నీట్ ప్రవేశ పరీక్షను రాష్ట్ర పర్యవేక్షకులు శ్రీనివాసరావు పరిశీలించారు. పరీక్ష నిర్వహణ తీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. కళాశాల అధ్యాపకులు సిబ్బంది పాల్గొన్నారు..

## సెజ్ కంపెనీల్లో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి



**మునగపాక మార్చి01 మేజర్ న్యూస్:** అచ్యుతాపురం, రాంబిల్లి వంటి ప్రాంతాలలో స్థాపిస్తున్న కంపెనీలలో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆడారి మంజు, రాష్ట్ర ఐటీ శాఖ, విద్యాశాఖ మంత్రి, నారా లోకేష్ కు వినతి పత్రం అందజేశారు, ఈ సందర్భంగా ఆడారి మంజు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం లో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించలేదని, మన కూటమి ప్రభుత్వంలో అనేక కంపెనీలు తీసుకొస్తున్నామని, అందులో పని చేయుటకు స్థానిక నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని లోకేశును కోరారు, ఈ సందర్భంగా మంత్రి లోకేష్ స్పందించి హామీ ఇచ్చారని ఆడారి మంజు తెలిపారు

## చెరుకు తోట కాలిపోయిన బాధితుడిని పరామర్శ



**మునగపాక మార్చి01 మేజర్ న్యూస్:** మండల కేంద్రం మునగపాకలో వేగి నాగ సూరి అప్పారావుకు చెందిన చెరకు తోట దగ్ధమైన విషయం తెలిసిందే. సుమారు 75 సెంట్ల విస్తీర్ణంలో ఉన్న చెరకు పంట శనివారం మధ్యాహ్నం అగ్నికి ఆహుతైంది. ఈ ఘటనతో రైతుకు గణనీయమైన నష్టం వాటిల్లింది. ఆదివారం ఉదయం ఘటన విషయం తెలుసుకున్న తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ , మునగపాక మండల అధ్యక్షుడు పెంటకోట విజయ్ తో కలిసి దగ్ధమైన తోట ప్రాంతాన్ని పరిశీలించారు. అక్కడి పరిస్థితులను సమీక్షించి, బాధిత రైతుతో మాట్లాడి సంఘటన వివరాలు తెలుసుకున్నారు.అనంతరం సంఘటన స్థలం నుండే స్థానిక మండల తహసిల్దార్ కి మరియు సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చి, నష్టపోయిన రైతుకు తక్షణమే న్యాయం చేయాలని, తగిన నష్టపరిహారం అందించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే విద్యుత్ శాఖ అధికారులు ఘటనపై పూర్తి స్థాయి దర్యాప్తు నిర్వహించి, బాధిత రైతు వేగి నాగ సూర్య అప్పారావు కు తగిన పరిహారం అందించాల్సిన అవసరం ఉందని కర్రీ సాయికృష్ణ తెలిపారు.

## శ్రీ రంగం రమేష్ ను సన్మానించిన జనసేన సీనియర్ నాయకుడు తోట నగేష్



**పాయకరావుపేట మార్చ్ 1 మేజర్ న్యూస్:**నకాపల్లి జిల్లా భారతీయ జనతా పార్టీ యువ మోర్చా అధ్యక్షుడిగా నియమితులైన శ్రీ రంగం రమేష్ ను ఆదివారం జనసేన సీనియర్ నాయకుడు తోట నగేష్ శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ప్రస్తుతం శ్రీరంగం రమేష్ పాయకరావుపేట నియోజకవర్గం బిజెపి కన్వీనర్ గా ఉన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చా నాయకులు పాకలపాటి రవిరాజు,బిజెపి మండల అధ్యక్షుడు మంచాల గాంధీ,అరట్లకోట గ్రామ సర్పంచ్ అప్పలనరస,వేముల రమణ,ఇంజరపు సూరిబాబు,ఇంజరపు నరసింహమూర్తి,గొంతిన అనిల్,కువల కుమార్,జగతా శ్రీధర్,పెంకే శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీభవాని విద్యార్థి ఇలేష్ సైనిక్ స్కూల్ ప్రవేశాలకు ఎంపిక



**అచ్యుతాపురం,మార్చ్ 1 మేజర్ న్యూస్.:**అచ్యుతాపురం శ్రీభవాని విద్యానికేతన్ సీబీఎస్ఈ పాఠశాలకు చెందిన విద్యార్థి ఇలేష్ సైనిక్ స్కూల్ ప్రవేశాలకు ఎంపికైనట్లు పాఠశాల నిర్వహకులు తెలిపారు. ఏఐఎస్ఈఈ పరీక్షల్లో ప్రతిభ కనబరిచి ఈ ఘనత సాధించాడు. 300 మార్కులకు 234 మార్కులు సాధించి అర్హత పొందిన ఇలేష్ తన ప్రతిభతో పాఠశాలకు గర్వకారణంగా నిలిచాడు. క్రమశిక్షణతో కూడిన సాధన, దృఢ సంకల్పం, ఉపాధ్యాయులు బోధనలతో ఈ విజయానికి ఆదర్శంగా నిలిచాయి. ఇలేష్‌కు అభినందనలు తెలియజేసి, భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, పాఠశాల వ్యవస్థాపకులు కూంద్రపు మూర్తిప్రసాద్, కస్పాండెంట్ సంతోష్ కుమార్, డైరెక్టర్ శ్రీలత ఆకాంక్షించారు.విద్యార్థి విజయంపై పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

# నర్సీపట్నం ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద డ్రైనేజీ తో ఇక్కట్లు

**-బస్టాండ్ లో అసౌకర్యాలు ఆర్టీసీ యాజమాన్యానికి సంబంధం లేదా -: ప్రజా సంకల్ప వేదిక ఆర్టీఐ రాష్ట్ర అధ్యక్షులు నరసింహమూర్తి డిమాండ్.**




**నర్సీపట్నం మార్చి 1 మేజర్ న్యూస్:** ఏజెన్సీ ముఖ ద్వారమైన నర్సీపట్నం బస్టాండ్ కు ఎంతో ఘనమైన చరిత్ర ఉంది.నిత్యం ప్రయాణికులతో కళకళలాడుతూ,ఆర్టీసీ నకు ఎంతో ఆదాయం ఇస్తుంది.కానీ బస్టాండ్ లోపలకి వచ్చే ప్రయాణికులకుఅసౌకర్యాలు తో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఆర్టీసీ కాంప్లెక్స్ కి వెళ్లే లోపల దారిలో మురుగు కాలముల నిండిపోయి తీవ్రదుర్గంధం వెదజల్లడంతో పాటు దోమల బాధ ఎక్కువైంది. ఆర్టీసీ కాంప్లెక్స్ లోకి వెళ్లాలంటేనే భయంగా ఉందని అంటున్నారు. ఆర్టీసీ యాజమాన్యం పూర్తి నిర్లక్ష్యం చేస్తున్నదని తక్షణమే ప్రయాణికులు నడిచి వచ్చే మార్గం కల్పించాలని ప్రజా సంకల్ప వేదిక ఆర్టీఐ రాష్ట్ర అధ్యక్షులు జక్కు నరసింహమూర్తి డిమాండ్ చేశారు. నర్సీపట్నం బస్టాండ్ నకు ప్రయాణికులు నడిచి రావడానికి రెండు మార్గములు ఉండేవని, అవి పూర్తిగా శిథిలం కావడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కానీ ఆర్టీసీ అధికారులు ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్న సమస్యలు గాలికి వదిలేసారని నరసింహమూర్తి తెలిపారు. కాలువలో చెత్త పేరుకు పోవడంతో వర్షం పడేటప్పుడు డ్రైనేజీలో ఉన్న చెత్తాచెదారం రోడ్డుపైకి కొట్టుకొని వచ్చి,రోడ్లన్నీ పూర్తిగా చెత్త చెదారంతో నిండిపోవడంతో ప్రధాన రోడ్డుపై ప్రయాణించే ప్రయాణికులు ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారన్నారు అన్నారు.వర్షాకాలంలో మురుగు కాలువ నుండి మురుగు నీళ్లంతా రోడ్డుపైకి వస్తుడడంతో ప్రతి సంవత్సరం పట్టణవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతూనే ఉన్నారు. దీంతో మున్సిపాలిటీ అధికారులు ఒకవైపు మార్గం మరియు డ్రైనేజ్ మెరుగుపరిచి,మరోవైపు పూర్తిగా చేతులెత్తేశారు. మున్సిపాలిటీ అధికారులు గానీ సంబంధిత అధికారులు కానీ ఈ సమస్యపై ఇంతవరకు తగిన పరిష్కారం చూపలేదన్నారు.దీనితో రెండో వైపు డ్రైనేజీలో చెత్త ఊరుకోవడంతో దుర్వాసన దోమలు ఎక్కువైపోయాయి దీనివలన రెండోవైపు ప్రయాణికులు ఆర్టీసీ బస్టాండ్ కి వెళ్లడానికి మార్గం పూర్తిగా స్తంభించిపోయింది. ఇంత జరిగినప్పటికీ ఆర్టీసీ అధికారులలో ఎటువంటి చలనం లేదని అన్నారు. ఆర్టీసీ నిర్వహణ షాపుల అద్దెలు వసూలు చేస్తున్న అధికారులు ప్రయాణికులకు సౌకర్యాలు కల్పించడంలో బాధ్యత లేకుండా ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని, మున్సిపాలిటీ పరిధిలో డ్రైనేజీలు నిర్వహణ, పరిశుభ్రత, చెత్త తరలింపు వంటి బాధ్యతలు మున్సిపల్ శాఖ కు వర్తించవా అని ప్రశ్నించారు. ఎప్పటికైనా ఇరు శాఖ లా అధికారులు చిత్తశుద్ధితో బస్టాండ్ కి ఎదురుగా ఉన్న డ్రైనేజీలు మెరుగుపరచి, బస్టాండ్ కు వచ్చే ప్రయాణికులు నడిచి లోపలకి వచ్చేందుకు మార్గం కల్పించాలని రాష్ట్ర అధ్యక్షులు జక్కు నరసింహమూర్తి డిమాండ్ చేస్తున్నారు.

## ప్రశాంతంగా ముగిసిన గురుకుల ప్రవేశ పరీక్షలు



**దేవరాపల్లి, మార్చి 1, మేజర్ న్యూస్ :** మండలంలోని తెనుగుపూడి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులంలో గురుకుల ప్రవేశ పరీక్షలు ఆదివారం ప్రశాంతంగా జరిగాయి. 5వ తరగతి ప్రవేశం కొరకు ఈ సెంటర్లో 202 మంది విద్యార్థులు రాయాల్సి ఉండగా 182 మంది విద్యార్థులు ప్రవేశ పరీక్షకు హాజరుకాగా 20 మంది విద్యార్థులు గైర్హాజరు. అలాగే ఇంటర్మీడియట్ ప్రవేశ పరీక్షకు 96 మంది విద్యార్థులు రాయాల్సి ఉండగా 85 మంది విద్యార్థులు ఈ ప్రవేశ పరీక్షకు హాజరుకాగా, 11 మంది విద్యార్థులు గైర్హాజరు. అలాగే ఐఐటి, నీట్ కలిగిన ఇంటర్మీడియట్ కాలేజీల ప్రవేశ పరీక్షలకు 30 మంది ఈ పరీక్షకు హాజరు కావలసి ఉండగా 22 మంది విద్యార్థులు హాజరై పరీక్ష రాసారని ఎనిమిది మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు ఇంచార్జ్ ప్రిన్సిపల్ బి. వెంకట రమణమూర్తి తెలిపారు. ఈ ప్రవేశ పరీక్షలు విద్యార్థులు చాలా ప్రశాంత వాతావరణంలో రాశారని ఆయన అన్నారు.

## అమరవీరుల త్యాగ ఫలితమే ఎస్సీ వర్గీకరణ



**దేవరాపల్లి, మార్చి 1, మేజర్ న్యూస్ :** అమరవీరుల త్యాగ ఫలితమే ఎస్సీల ఉమ్మడి ఏబిసిడి వర్గీకరణ ఫలాలు దక్కాయని ఎమ్మార్పీఎస్ నాయకులు మూర్త శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని కలిగొట్ల గ్రామంలో ఆదివారం ఉదయం మాదిగల అమరవీరుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మాదిగ అమరవీరుల దినోత్సవం సందర్భంగా మాదిగ ఉద్యోగుల సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి మూర్తా శ్రీనివాసరావు అమరవీరుల నివాళులర్పించారు. అనంతరం ఐదు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో మారడపూడి సూరిదేముడు, బెల్లంకి సత్తిబాబు, బి .మహేష్, కట్టుమూరు గణేష్, బి .సముద్రం, కె .చిన్నారావు, కె . దేవుడమ్మ , బీ .వరాలమ్మ కె .నాగేష్, బి .తాళి , బి. ప్రసాద్, బి. అర్జునమ్మ, బి .అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## తమ్మయ్య పేట తాగునీటి సమస్యపై సర్వసభ్య సమావేశంలో చర్చ

**- ఈ సమస్యపై అధికారులను నిలదీసిన సర్పంచులు ఎంపీటీసీలు**



**అచ్చుతాపురం మార్చ్ 1 మేజర్ న్యూస్:**అచ్యుతాపురం: మంచినీటి సమస్యలు పరిస్కరించాలని మండల సర్పంచ్లు, ఎమ్పిటిసిలు అన్నారు. ఆదివారం మండల అభివృద్ధి కార్యాలయంలో సర్వ సభ్య సమావేశం ఎమ్పిపి కోన సంధ్యబుజ్జి అధ్యక్షతన జరిగింది. ఈ సంధర్బంగా దుప్పితూరు సర్పంచ్ వైఎస్ఆర్సీపీ మండల అద్యక్షులు దేశంశెట్టి శంకర్రావు మొదటగా మాట్లాడుతూ ప్రజల అతి పెద్ద సమస్య అయిన మంచి నీటి విషయంలో ఆర్డ్బ్యుఎస్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. తీర్మానాలు జరిగినా బోర్లు వేయడానికి వెనకాడుతున్నారన్నారు. అచ్యుతాపురం పిహెచ్సీ అధికారిణి లిఖిత మాట్లాడుతూ 14 నుండి 15 సంవత్సరాల మధ్య ఉన్న బాలికలు హెచ్పీవీ టీకా తప్పనిసరి తీసుకోవాలన్నారు. గర్భకోస సంభందిత క్యాన్సర్ వ్యాధులకు ఈ టీకా ఉపయోగ పడుతుందన్నారు. రేబిస్ వ్యాక్సినేషన్ ఖచ్చితంగా ప్రతి ఒక్కరూ తీసుకోవాలన్నారు. మడుతూరు కూడలి నుండి తంతడి వరకూ రోడ్డుకు ఇరువైపులా ఎడ్లు సరిలేక ప్రమాదాలు తరచూ జరుగుతున్నాయన్నారు. రోడ్డును వెడల్పు చేసి ప్రమాదాలను అరికట్టాలని ఆర్ అండ్ బి అధికారులను మడుతూరు ఎమ్పిటిసి, సర్పంచ్ కోరారు. మరెన్నో సమస్యలపై అధికారులను మండల ప్రజా ప్రతినిధులు ప్రజల సమస్యలను వివరించి పరిస్కారాంచాలని కోరారు.

## ఘనంగా మధ్యాహపనమ్మ అమ్మవారి తీర్థం



**దేవరాపల్లి, మర్చి 1, మేజర్ న్యూస్** :మండలంలోని బోయిల కింతాడలో ఆదివారం శ్రీ మధ్యాహపనమ్మ అమ్మవారి తీర్థ మహోత్సవం ఘనంగా జరిగింది. ఉదయం నుంచే భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు, జడ్పీటీసీ కర్రి సత్యం, సర్పంచ్ బూరె బాబురావు అమ్మవారిని దర్శించుకున్నారు. సాయంత్రం ఎడ్ల పరుగు పోటీలు, రాత్రి సాంస్కృతిక ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ బొబ్బిలి రాము, కోన సత్యం, బొబ్బిలి పెద్ద అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## కొండకర్ల హైస్కూల్ 1996-97 పూర్వ విద్యార్థుల కలయిక



**అచ్చుతాపురం మార్చ్ 1 మేజర్ న్యూస్:**నకాపల్లి జిల్లా అచ్యుతాపురం మండలం కొండకర్ల హైస్కూల్ 1996-97 విద్యా సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థులు, విద్యార్థినిలు ఎంతో ఆనందోత్సాహాలతో కలుసుకున్నారు. సంవత్సరాల తర్వాత మళ్లీ ఒకేచోట చేరిన పాత స్నేహితులు ఆప్యాయతతో జ్ఞాపకాలను పంచుకున్నారు.ఈ సందర్భంగా తమకు లెక్కలు బోధించి జీవితంలో ముందుకు నడిపించిన లెక్కల మాస్టర్ ప్రసాద్ ని ఘనంగా సన్మానించారు. శాలువా, పూలమాల, స్మారక చిహ్నంతో ఆయనకు గౌరవ నివాళి అర్పించారు. గురువుగారి సేవలను గుర్తుచేసుకుంటూ పూర్వ విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.ప్రసాద్ గారు కూడా విద్యార్థుల ప్రేమాభిమానాలకు కృతజ్ఞతలు తెలుపుతూ, అందరూ జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమం ఆనందోత్సాహాల మధ్య స్నేహసమ్మేళనంగా విజయవంతమైంది.

## రూరల్లోని బాణాసంచా తయారీ కేంద్రాల తనిఖీలు



**అనకాపల్లి, మార్చి 1 మేజర్ న్యూస్:** జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు అనకాపల్లి డిఎస్పి శ్రావణి సూచనలు మేరకు ఆదివారం అనకాపల్లి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న కొప్పాక గ్రామంలో ఉన్న బాణాసంచా తయారీ కేంద్రమైన శ్రీ సత్యమాంబ ఫైర్ వర్క్, అదేవిధంగా బాణాసంచా నిల్వకేంద్రాలైన రాజుపాలెం గ్రామంలో ఉన్న శ్రీ సూర్య తేజ ఫైర్ వర్క్, అదేవిధంగా వల్లూరు గ్రామంలో ఉన్న ఓం నమశ్శివాయ ఫైర్ వర్క్ లను అనకాపల్లి తాసిల్దార్ ఆనందరావు, అనకాపల్లి ఫైర్ ఆఫీసర్ నాగేశ్వరరావు, అనకాపల్లి రూరల్ ఎస్సై రవికుమార్ లతో తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీల్లో ప్రధానంగా ఎక్స్ప్లోజివ్ రూల్స్, పీఈఎస్ఓ నిబంధనల ప్రకారం చెల్లుబాటు అయ్యే తయారీ/నిల్వ లైసెన్స్లు ఉన్నాయా లేదా అని తనిఖీ చేశారు. షెడ్లలో అనుమతించిన పరిమితికి మించి పేలుడు పదార్థాలను నిల్వ చేయకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. మిక్సింగ్, ఫిల్లింగ్, ప్యాకింగ్, ఎండబెట్టే విభాగాలు నిబంధనల ప్రకారం నిర్ణీత దూరంలో ఉన్నాయో లేదో పరిశీలించారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరగకుండా స్పార్క్-ప్రూఫ్ సిస్టమ్స్, ఎర్తింగ్ సౌకర్యాలను తనిఖీ చేశారు. శిక్షణ పొందిన వ్యక్తులే పని చేస్తున్నారా? చైల్డ్ లేబర్ ఉన్నారా? సింథటిక్ దుస్తులు ధరించకుండా కాటన్ దుస్తులనే వాడుతున్నారా అనే అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అగ్నిమాపక పరికరాల లభ్యత, ఎగ్జిట్ పాయింట్లు, పొగ త్రాగడంపై నిషేధం వంటి భద్రతా ప్రమాణాలను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్ఐ శివకుమార్, రూరల్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మార్చి 7 నుండిఅల్లూరి జిల్లాలో ఆదివాసీ సత్యాగ్రహ యాత్ర

**- ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జెఏసి అల్లూరి జిల్లా శాఖ వెల్లడి**

**హుకుంపేట, మార్చి 01, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదివాసీలకు ఇచ్చిన హామీని నెరవేరుస్తూ షెడ్యూల్ ప్రాంత ఉద్యోగ నియామకాల చట్టం చేయాలన్న డిమాండ్ తో కొనసాగుతున్న 'ఆదివాసీ సత్యాగ్రహ యాత్ర, ఈ నెల 7 వ తారీకు నుండి అల్లూరి సీతారామరాజు జిల్లాలో ప్రారంభం కానున్నాదని ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జెఏసి అల్లూరి జిల్లా చైర్మన్ రామారావు దొర, గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా అద్యక్షుడు మసాడ ఈశ్వరరావులు సంయుక్త ప్రకటనలో తెలిపారు. అలాగే ఆదివాసి జెఏసి భాగాస్వామ్య సంఘాలు, రాజకీయ పార్టిలు స్వచ్ఛందంగా పాల్గొని ఈ యాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. చట్టం రూపకల్పనకు కూటమి ప్రభుత్వం పలుమార్లు చర్చలు జరిపిందని, రెండేళ్లు గడుస్తున్నా ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని నెరవేర్చడానికి ప్రభుత్వం ఇంతవరకు చర్యలు తీసుకోలేదని విస్మయం వ్యక్తం చేసారు. చట్టం చేయడంలో ఆలశ్యం చేసిన కొద్ది ఆదివాసీలకు తీవ్రమైన అన్యాయం జరుగనుందని అన్నారు. ఇప్పటికే, మెగా డిఎస్సిలో రాష్ట్రవ్యాప్తంగా సుమారు ఐదు వేల ఉపాధ్యాయ ఉద్యోగాలు కోల్పోయామని, చట్టం చేయడంలో ఆలస్యం చేస్తే, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రకటించిన రాబోయే డిఎస్సిలో మరొమారు అన్యాయం జరగనుందని ఆవేదన వ్యక్తం చేసారు. ఆదివాసుల మినీ అసెంబ్లీ ట్రైబల్ అడ్వైజరీ కౌన్సిల్ కు సారద్యం వహిస్తున్న ట్రైబల్ వెల్ఫేర్ మినిస్టర్ గుమ్మిడి సంద్యారాణి, ఎస్టీ ఎమ్మెల్యేలు చొరవ తీసుకోవాలని డిమాండ్ చేసారు. అలాగే 1/70 భూ బదలాయింపు నిషేధ చట్టం రద్దుకు సుప్రీంకోర్టులో దాఖలైన 1580/2023 కేసులలో ఉభయ తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే ఇంప్లిడ్ పిటిషన్ వేయాలని, జీవో నంబర్ 3 పై సుప్రీంకోర్టు కేసులో ప్రభుత్వాల నిర్లక్ష్యమే కారణమన్నారు. ఈ కేసులో ఆలా జరగడానికి వీల్లేదని హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని ఏజెన్సి జిల్లాలలో పూర్తి చేసుకుని గత లేలల అల్లూరి జిల్లాలో ఆదివాసి సత్యాగ్రహ యాత్ర పూర్తి చేయవలసి ఉన్నప్పటికీ, యాత్ర వాహనం మరమత్తులకు గురికావడంతో ఆలస్యమైందన్నారు. చదువుకున్న ఆదివాసి యువతకు ఉద్యోగ భద్రత చట్టం కోసం ఆదివాసి జెఏసి భాగాస్వామ్య సంఘాలు, రాజకీయ పార్టిలు స్వచ్ఛందంగా పాల్గొని క్షేత్రస్థాయిలో జన సమీకరణతో ఈ యాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి అల్ ఇండియా ఆదివాసీ ఎంప్లాయీస్ పెడరేషన్‌రాష్ట్ర నాయకులు చిట్టపులి శ్రీనివాస్ పడాల్, సోమేలి సింహాచలం, ఆదివాసీ జెఏసి మీడియా ప్రతినిది మనుగురి బాబుజీ, జి.యస్.యు జాతీయ సమన్వయ కర్త సురేష్ పూజారి తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ-ప్రైవేటు పాఠశాలల్లో యూనిట్ కేంద్రాలు తెరవాలి

**- ముగిసిన ద్వితీయ సోపానం ట్రైనింగ్ క్యాంప్**




**అరకులోయ, మార్చి 1, మేజర్‌న్యూస్:** అల్లూరి సీతారామరాజు జిల్లాలో గల అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో వెంటనే యూనిట్ కేంద్రాలు తెరవాలని భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ అల్లూరి జిల్లా కార్యదర్శి డాక్టర్ బాక.లవకుశ అన్నారు. అరకులోయ ముఖ ద్వారంలోని రవ్వలగుడ ప్రభుత్వ గిరిజన సంక్షేమశాఖ బాలుర ఆశ్రమోన్నత పాఠశాలలో నిర్వహించిన భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ ద్వితీయ సోపానం ట్రైనింగ్ క్యాంప్ ఆదివారం ముగిసింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటైన సర్వమత ప్రార్థన కార్యక్రమంలో భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా కార్యదర్శి డాక్టర్ బాక.లవకుశ మాట్లాడుతూ యూనిట్ పరిధిలో ఉన్న స్కౌట్స్ అండ్ గైడ్స్ కు తప్పనిసరిగా ట్రైనింగ్ క్యాంప్ ఏర్పాటు చేయాలన్నారు.జిల్లా పరిధిలోని పీఎం శ్రీ పాఠశాల స్కౌట్స్ అండ్ గైడ్స్ కోసం గత నెల 25వ తేదీ బుధవారం నుంచి ఈ నెల1వ తేదీ ఆదివారం వరకు ద్వితీయ సోపాన శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్టు ఆయన తెలిపారు.ఈ శిక్షణా శిబిరంలో జిల్లాకు చెందిన 96 మంది స్కౌట్స్ అండ్ గైడ్స్, మాస్టర్స్,గైడ్ కెప్టెన్లు పాల్గొన్నట్టు డాక్టర్ లవకుశ చెప్పారు.స్థానిక ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు టి. నాగేశ్వరరావు మాట్లాడుతూ దేశం పట్ల భక్తిని కలిగి ఉండి దేశ సేవ చేయాలన్నారు. అదేవిధంగా సమాజం పట్ల బాధ్యత కలిగి ఉండాలని ఆయన తెలిపారు. మతాలన్నీ సమానమని, ప్రతి ఒక్కరూ అన్ని మాతాలను గౌరవించాలని ఆయన సూచించారు.ఈ ట్రైనింగ్ క్యాంప్ లో ఎల్ ఓ సి మారుతి హరీష్ కుమార్, పద్మావతి, ధనుంజయ్, శివప్రసాద్, ఎర్రయ్య, రామ్మోహన్, హర్షవర్ధిని తదితరులు పాల్గొన్నారు.

# అరకులోయలో పోలీసుల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

**అరకులోయ, మార్చి 1, మేజర్‌న్యూస్:** అరకులోయ మండల కేంద్రంలో పోలీసులు ఆదివారం భారీ ర్యాలీ నిర్వహించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని పోలీసుల ఆధ్వర్యంలో వివిధ శాఖలకు చెందిన ప్రభుత్వ ఉద్యోగులు, వ్యాపారులు,విద్యార్థినీ, విద్యార్థులు,మహిళలు, పర్యాటకులు, ఉపాధ్యాయులంతా కలిసి పెద్ద ఎత్తున ర్యాలీ చేపట్టారు. అల్లూరి సీతారామరాజు జిల్లా వ్యాప్తంగా పోలీసుల నేతృత్వంలో జరుగుతున్న వారోత్సవాల్లో భాగంగా ర్యాలీ చేపట్టి స్త్రీలకు చట్టంలో ఉన్న రక్షణ పట్ల అవగాహన కల్పించారు.ఈ భారీ ర్యాలీ స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద ప్రారంభమై స్థానిక మండల ప్రజా పరిషత్ అభివృద్ధి కార్యాలయం మీదుగా నాలుగు రోడ్ల కూడలి వరకు కొనసాగింది.స్థానిక నాలుగు రోడ్ల కూడలి వద్ద మానవహారంగా ఏర్పడి శ్రీశక్తి భారతదేశ భవిష్యత్తు,ఇల్లాలి చదువు ఇంటికి వెలుగు అంటూ నినాదాలు చేశారు.ఈ సందర్భంగా పాడేరు డి.ఎస్.పి.అభిషేక్ మాట్లాడుతూ స్త్రీలు హక్కులు,చట్టాలపై పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలన్నారు. మహిళలకు వివిధ అంశాలపై పోలీసులు అవగాహన కల్పిస్తారని,ఈ మేరకు వారం రోజులపాటు జరిగే ఈ కార్యక్రమానికి మహిళలు పోలీసులకు సహకరించాలని డీఎస్పీ అభిషేక్ కోరారు.ఈ కార్యక్రమంలో అరకులోయ పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ జి. గోపాలరావు,మహిళలు, విద్యార్థులు,పోలీస్ సిబ్బంది, వ్యాపారులు,ఉద్యోగులు, గిరిజనులు పాల్గొన్నారు.



# వినోదంతో విద్యార్థులకు స్ఫూర్తినిస్తున్న ఉపాధ్యాయుడు.. కె.కృష్ణారావు



**హుకుంపేట, మార్చి 1, మేజర్‌న్యూస్:** మండలంలోని శోభకోట గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు కొర్రా.కృష్ణారావు విద్యార్థులకు ఆటపాటలతో విన్నుతంగా బోధన చేస్తున్నారు. ఆయన విద్యా బోధన పద్ధతులతో విద్యార్థులు క్రమం తప్పకుండ పాఠశాలకు వస్తున్నారు. చదువుతో పాటు ఆటలు,పాటలు, నైతిక విలువలను నేర్పించడం పట్ల పిల్లలు సంతోషంగా ఉన్నారు.ఉపాధ్యాయుడు కొర్రా. కృష్ణారావు పాఠశాలకు సొంత నిధులతో రంగులు వేయించి ఆదర్శంగా నిలిచారు. దీనితో విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయుడికి అభినందనలు తెలిపారు.

# వైసీపీ నుంచి తెలుగుదేశం పార్టీలోకి వలసలు.. ఆర్టీసీ చైర్మన్ దొన్ను దొర స్వాగతం



**హుకుంపేట, మార్చి 1, మేజర్‌న్యూస్:** అల్లూరి జిల్లా అనంతగిరి మండలం గరుగుపల్లి పంచాయతీకి చెందిన పలువురు వైసీపి నాయకులు, కార్యకర్తలు శనివారం తెలుగుదేశం పార్టీలో చేరారు.ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ అరకు అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జ్, ఏపీఎస్ ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ దొన్ను దొర వారికి పార్టీ కండువాలు వేసి ఆహ్వానం పలికారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశయాలు, అభివృద్ధి దృష్టిలో ఉంచుకొని పార్టీలో చేరుతున్నట్లు వారికి అభినందనలు తెలిపారు.

# పేద మహిళలకు చీరల పంపిణీ



**అరకులోయ, మార్చి 1, మేజర్‌న్యూస్:** పేద మహిళలకు మానవ హక్కుల నేర నిరోధక సంఘం (హెచ్ ఆర్ ఏ సి ఏ) మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ కంబిడి.కృష్ణకుమారి చీరలు పంపిణీ చేశారు. సమాజ సేవా కార్యక్రమం కొనసాగింపులో భాగంగా మండలంలోని పద్మాపురం మేజర్ పంచాయతీకి చెందిన ఎండపల్లివలస నివాసులైన నిరుపేద కుటుంబ మహిళలకు ఆదివారం చీరలు అందజేశారు.కట్టుబట్టలకు ఇబ్బంది పడుతున్న మహిళలు చీరలు అందుకుని డాక్టర్ కంబిడి.కృష్ణకుమారికు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఆర్ఏసిఏ మెంబర్స్ పాల్గొన్నారు.

# శిశు మరణాలపై వీడని మిస్టరీ?




**- మరణాల వెనుక అంతుచిక్కని రహస్యాలు..! - ఈ కేసుల్లో పురోగతి శూన్యం. ?విఫలమవుతున్న పోలీసులు - గత ఏడాది తాటి చెట్ల పాలెం వద్ద గల కాలువలో లభ్యమైన శిశు శరీర భాగాలు - నేటికీ దొరకని అవశేషాలు..! - నేడు కేజీహెచ్ లో అనుమానాస్పద స్థితిలో శిశు మృతదేహం - ముందుకు సాగని పోలీస్ విచారణ.! - విచారణలో జాప్యం పై విమర్శలు - సిపి సీరియస్ గా దృష్టి సారించాలని పలువురి వినతి**

**(క్రైం బ్యూరో : మేజర్‌న్యూస్)**

విశాఖలో ఇటీవల వరుస నేరాలు పెరుగుతున్నాయి. విశాఖ నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి నేరాల నియంత్రణకు అవిరళ కృషి చేస్తున్నారు. అయినప్పటికీ నేరాల సంఖ్య తగ్గడం లేదు. సిపి ప్రయత్నం నీరుగారిపోతుంది. నగరంలోని ఆయా పోలీస్ స్టేషన్లలో అనుభవము లేని, సమర్ధవంతంగా పనిచేయలేని పోలీస్ అధికారులు ఉండటంతో పెండింగ్ కేసుల సంఖ్య పెరుగుతూ ఉంది. సీనియర్ అధికారులకు, నిజాయితీ పరులకు విశాఖలో చోటు లేకపోవడంతో ఈ పరిస్థితి దాపురించిందని పలువురు చెబుతున్నారు. పోలీస్ స్టేషన్లలో పరిష్కారం కాని కేసులు చాలావరకు సిపి వద్దకు నేరుగా వెళ్తూ ఉన్నాయి. తన వద్దకు వచ్చిన ఫిర్యాదులకు సిపి తక్షణమే స్పందించి వాటి పరిష్కారం కోసం కృషి చేస్తున్నారు. పోలీస్ స్టేషన్లో ఉన్న సిబ్బంది ఫిర్యాదులపై సరైన విధంగా స్పందించి తగు చర్యలు తీసుకుంటే ఎవరు కూడా సిపి వద్దకు వెళ్లే పరిస్థితి ఉండేది కాదు. పోలీస్ స్టేషన్లో తమకు న్యాయం జరగకపోవడంతో చాలామంది బాధితులు నేరుగా సిపిని సంప్రదించవలసి వస్తుంది. ఇదిలా ఉండగా సుమారుగా నగరంలోని అన్ని పోలీస్ స్టేషన్లలో చాలావరకు పెండింగ్ కేసులు ఉండిపోయాయి. వాటి పరిష్కారం కోసం ఎవరు సరైన విధంగా స్పందించకుండా తాత్సారం చేయడంతో ఆ కేసులలో పురోగతి లేకుండా పోతుంది.

## - అంతు చిక్కని రహస్యాలు..!!

విశాఖలో జరుగుతున్న శిశు మరణాలలో అంతుచిక్కని రహస్యాలు ఉన్నాయంటూ పలువురు పేర్కొంటున్నారు. ప్రతి శిశువు మరణం వెనుక ఒక రహస్యం దాగి ఉందని చెబుతున్నారు. గత ఏడాది నవంబర్లో తాటి చెట్ల పాలెంలో గల ఒక మురుగు కాలువలో దొరికిన శిశువు శరీర భాగాలు అప్పుడు స్థానికంగా కలకలం రేపింది. ప్రజలను భయానికి గురి చేసింది. అలాగే ఇటీవల కేజీ హెచ్ లో గోనె సంచిలో కనిపించిన శిశువు మృతదేహం కూడా నగర ప్రజలను భయభ్రాంతులకు గురి చేసింది. ఇలా వరుసగా అనుమానాస్పద స్థితిలో శిశు మరణాలు సంభవిస్తూ ఉండటంతో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రతిఘటనకు ఒక బలమైన కారణం ఉంటుందని పలువురు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. ఏ కారణం లేకుండా అభం శుభం తెలియని పసిబిడ్డలను అలా కడ చేర్చడం పట్ల బలమైన కారణాలు ఉంటాయని కొందరు వ్యాఖ్యానిస్తున్నారు. పోలీసులు ఈ కేసుల పట్ల సీరియస్ గా తమ దృష్టిని సారించకపోవడం వల్ల ఈ కేసులలో ఎటువంటి పురోగతి కనిపించడం లేదని ధ్వజమెత్తుతున్నారు.

## - పురోగతి లేని కేజీహెచ్ లో దొరికిన మృత శిశువు కేసు..?

కేజీహెచ్ లోఇటీవల నవజాత శిశువు మృతదేహం గోనె సంచిలో లభ్యమైంది. సూపరింటెండెంట్ కార్యాలయం సమీపంలోని లిఫ్ట్ పక్కన, భవనాల వెనుక భాగంలో ఈ మృతదేహం కనిపించడంతో ఆస్పత్రి వర్గాల్లో కలకలం రేగింది. కొద్దిరోజులుగా అక్కడి నుంచి దుర్వాసన వస్తుండటంతో సిబ్బంది పరిశీలించగా, గోనె సంచిలో కుళ్లిన స్థితిలో శిశువు మృతదేహాన్ని గుర్తించారు. వెంటనే ఈ విషయాన్ని కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఐ. వాణి దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం వన్టౌన్ పోలీసులకు సమాచారం అందించారు. ఈ ఘటనపై అధికారులు దర్యాప్తు చేపట్టారు. ఆస్పత్రిలోని పిల్లల విభాగం, ప్రసూతి వార్డుల్లో ఈనెల 12 నుంచి జన్మించిన శిశువుల వివరాలు, మరణాల వివరాలను సేకరించారు. సేకరిస్తున్నారు. ఈ క్రమంలో వివిధ అనారోగ్య కారణాలతో మృతిచెందిన ఎనిమిది మంది శిశువుల మృతదేహాలను వారి కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు అధికారులు వెల్లడించారు. అయితే, లభ్యమైన ఈ శిశువు మృతదేహం ఎప్పటినుంచి అక్కడ ఉందనే విషయంపై వైద్య సిబ్బంది, పోలీసులు ఆరా చేయడం మొదలుపెట్టారు. వన్ టౌన్ పోలీస్టేషన్ సీఐ పూడి వరప్రసాద్ కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించారు. అయితే ఇప్పటివరకు ఈ కేసు పై ఎటువంటి పురోగతి లేదు.ఆస్పత్రిలోని సీసీటీవీ దృశ్యాలను పరిశీలిస్తున్నట్లు పోలీసులు చెప్పారు. సీసీటీవీ ఫుటేజీలో ఏవైనా ఆధారాలు దొరికాయా అంటే అది కూడా తెలియదు. అసలు ఈ కేసు విచారణ ఎంతవరకు వచ్చిందనేది కూడా ప్రశ్నార్థకమే. ఈ ఘటన స్థానికంగా ప్రజలను భయానికి గురి చేసింది. కేజీహెచ్ లో ఇటువంటి ఘటనలు జరుగుతూ ఉండటం పట్ల అక్కడికి వచ్చే రోగులు కూడా ఆందోళన చెందుతున్నారు ఒకపక్క కేజీహెచ్ యాజమాన్యంపై ప్రజలు మండిపడుతున్నారు. మరోవైపు పోలీసుల విచారణ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అసలు ఈ కేసులో పురోగతి అనేది ఉంటుంద లేదా అన్నది స్పష్టంగా తెలియడం లేదని పలువురు ధ్వజమెత్తుతున్నారు.

## - మిస్టరీగా మారిన కాలువలో లభ్యమైన శిశువు శరీర భాగాల కేసు..!!

తాటిచెట్లపాలెం సంజీవయ్య కాలనీలో ఇటీవల ఒక కాలువలో లభ్యమైన శిశువు శరీర భాగాల కేసులో పురోగతి కనిపించడం లేదు. గత ఏడాది నవంబర్లో ఈ కేసు నమోదు అయింది. శిశువు తల దొరకకపోవడంతో పూర్తిస్థాయిలో విచారణకు అడ్డంకిగా మారిందని పోలీసు అధికారులు తెలియజేసినట్లు ప్రచారం జరిగింది. అయితే ఆ రోజు రాత్రి అర్ధరాత్రి సమయంలో కాలువ దగ్గర పెద్ద ఎత్తున కుక్కలు అరిచాయని స్థానికులు ెబుతుండడం విశేషం.ఆ సమయంలోనే శిశువు శరీర భాగాలను నిందితులు కాలువలో పడవేసి వెళ్ళిపోయి ఉంటారని స్థానికులు భావిస్తున్నారు. అయితే మరో కోణంలో వేరే ఎక్కడైనా హత్య చేసి ఆ శరీర భాగాలను ఇక్కడికి తీసుకొచ్చి తాటిచెట్లపాలెం కాలువలో పడి వేసి ఉంటారా అనే అనుమానాలు కూడా వ్యక్తం అవుతున్నాయి. చాలా కేసులను గంటల వ్యవధిలో లేదా రోజులు వ్యవధి లో పరిష్కరించే విశాఖపట్నం పోలీస్ విభాగం ఈ కేసు విషయంలో జాప్యం చేయడం పట్ల విమర్శలు వస్తున్నాయి. ఆ ఘటన జరిగిన రాత్రి సమయంలో నగరంలోని సీసీ కెమెరాలు ఫుటేజ్ ను పరిశీలించడం గాని లేదా అనుమానితులను అదుపులోకి తీసుకొని విచారించడం కానీ ఎటువంటి ప్రయత్నాలు ఏమి చేయలేదని స్థానికులు అంటున్నారు.

## - కేసుల పురోగతిపై దృష్టి సారించాలి..

అంతుచిక్కని, మిస్టరీ కేసులుగా మిగిలిపోయిన వాటిపై విశాఖ నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి దృష్టి సారించి తగు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. తన మార్కు పాలనతో విశాఖ పోలీసు శాఖలో అనూహ్య మార్పులు తీసుకొచ్చి, విశాఖ శాంతి భద్రతల విషయంలో కఠినంగా వ్యవహరిస్తూ, తప్పు చేసిన పోలీసు అధికారులు కూడా క్షమించకుండా, వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటూ ఉత్తమ అధికారిక గుర్తింపు పొందిన సిపి మిస్టరీగా మారిన శిశువుల మృతి కేసుల విచారణ మరింత వేగవంతం జరిగేలా, ఈ మరణాల వెనుక ఉన్న కారణాలను, నిందితులను కనుగొని సరైన చర్యలు తీసుకొని, విశాఖ పోలీసులపై ఉన్న గౌరవాన్ని మరింత రెట్టింపు చేయాలని విశాఖ ప్రజలు కోరుతున్నారు.



విశాఖపట్నం బీచ్ రోడ్ల గల విశ్వ ప్రియ ఫంక్షన్ హాల్ నందు జరిగిన పీఎం విశ్వకర్మ ఎగ్జిబిషన్ ఎం ఎస్ ఎం ఈ వారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా విశ్వబ్రాహ్మణ పంచ వృత్తుల వారు చేతి వృత్తుల వారు ఏర్పాటుచేసిన స్టాల్స్ ను రాష్ట్ర స్వర్ణకార సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ పక్కి కొండ బాబు గారు విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు శివకోటి శ్రీనివాస్ రావు గారు సందర్శించడం జరిగింది అలాగే స్టాల్స్ ఏర్పాటు చేసిన వారికి ధ్రువీకరణ పత్రాలు అందించడం జరిగింది ఈ కార్యక్రమం ప్రతి జిల్లాలో ఏర్పాటు చేయడం జరుగుతుంది కనుక అందరూ ఈ అవకాశాలను అందుపుచ్చుకొని మీ ప్రతిభను ఈ ఎగ్జిబిషన్ ద్వారా బయట ప్రపంచాన్ని తెలియజేయాలని ఈ సందర్భంగా వారు సూచించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ ఎం ఇ అధికారులు చంద్రమౌళి గారు శ్రీనివాస్ గారు వివిధ సంఘాల నాయకులు పాల్గొనడం జరిగింది

# పద్మనాభంలో విద్యుత్ షాక్ తో ఇద్దరు వ్యక్తుల మృతి

**- ఒక వ్యక్తికి తీవ్ర గాయాలు**





**పద్మనాభం, మార్చి 01, మేజర్‌న్యూస్:** పద్మనాభం మండలం ఇసుకల పాలెం గ్రామంలో ఆదివారం విషాదం చోటు చేసుకుంది. పద్మనాభం సర్కిల్ ఇన్స్పెక్టర్ సిహెచ్ శ్రీధర్ తెలిపిన వివరాల ప్రకారం ఇసుకల పాలెం గ్రామానికి చెందినటువంటి కాళ్ల సూరీడు(60) పశువుల పాక వేయడం కోసం అని రేకుల షెడ్డు నిర్మాణం కోసం స్తంభాలు వేసే సమయంలో ప్రమాదవశాత్తు కాళ్ల సూరీడు(60),కంటుబోతు శ్రీను(41) విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మరణించారని, కాళ్ళ సూరీడు కుమారుడు కాళ్ల సూరిబాబు కి ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలు అవడంతో 108 లో విజయనగరం మహారాజా హాస్పిటల్ కి హుటాహుటిన తరలించారు.పరిస్థితి విషమించడంతో మహారాజా హాస్పిటల్ నుండి విజయనగరంలో ఉన్నటువంటి తిరుమల హాస్పిటల్ కి తరలించినట్లు సిఐ శ్రీధర్ తెలిపారు. ప్రస్తుతానికి సూరిబాబు కి ఎటువంటి ప్రాణహాని లేదని ఆయన చెప్పారు. శ్రీను తాపీ మేస్త్రి గా పనిచేస్తూ జీవనం సాగించేవాడని, ఇసుకల పాలెం గ్రామానికి కూడా షెడ్డు నిర్మాణం నిమిత్తం మార్కింగ్ చేయడానికి వచ్చి, విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందినట్లు సిఐ సిహెచ్ శ్రీధర్ తెలిపారు. అక్కడికక్కడే మృతి చెందినటువంటి కాళ్ల సూరీడు,కంటుబోతు శ్రీను ల మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం భీమిలి ప్రభుత్వ హాస్పిటల్ కి తరలించినట్లు ఆయన పేర్కొన్నారు. అనంతరం సంఘటనా స్థలాన్ని పరిశీలించిన డిఈ సింహాచలం నాయుడు మాట్లాడుతూ రైతులందరూ పశువుల పాకలు వేసే సమయంలో, వ్యవసాయం చేసే సమయంలోను తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన రైతులకు విజ్ఞప్తి చేశారు.

## దవడ వలసలో డ్రైనేజీ, తాగునీరు కల్పించాలి..

**- సిపిఐ మండల కార్యదర్శి సింహాచలం..**



**దుంబ్రిగుడ, మార్చి 01, మేజర్‌న్యూస్:** మండలంలోని పోతంగి పంచాయితీ దవడ వలస గ్రామంలో డ్రైనేజీ, తాగునీటి సౌకర్యం కల్పించాలని సిపిఐ మండల కార్యదర్శి కె సింహాచలం డిమాండ్ . దవడవలస గ్రామంలో ఆయన పర్యటించి గ్రామస్తుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో డ్రైనేజీ సౌకర్యం లేక వరసకాలంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. కొండవాగుల ప్రాంతంలో నివసిస్తుండడం వల్ల వర్షాల కారణంగా కొండ వాగుల నుంచి వచ్చే వరద నీరు అంతా సరైన డ్రైనేజీ లేక గ్రామంలో ప్రవేశించడంతో గ్రామస్తులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని చెప్పారు. వర్షాకాలంలో వరద నీరంతా డ్రైనేజీ లేకపోవడం వల్ల గ్రామంలో వరద నీరు నిలువ ఉండిపోవడం వల్ల కూడా అనేక రకాల రోగాలకు దారితీస్తుందని చెప్పారు. తాగునీటి సౌకర్యం లేక గ్రామస్తులు అనేక ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. త్రాగునీటి సౌకర్యం కూడా కల్పించి గ్రామస్తుల దాహం తీర్చాలని కోరారు. గ్రామంలో డ్రైనేజీతోపాటు సిసి రోడ్లు కూడా నిర్మించాలని ఆయన కోరారు.

## నేడు జివిఎంసిలో పీజీఆర్ఎస్

**విశాఖపట్నం, మార్చి 01, మేజర్‌న్యూస్:** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోను, పునర్వ్యవస్థీకరణ చెందిన భీమిలి, మధురవాడ, ఈస్ట్, వెస్ట్, సౌత్ ,నార్త్, పెందుర్తి ,గాజువాక, అగనంపూడి అనకాపల్లి జోన్ల కార్యాలయాల్లోనూ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం" సోమవారం ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు నిర్వహించనున్నట్లు జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్ పత్రికా ప్రకటనలో తెలిపారు. నగరంలో పారిశు ద్ధ్యం, పట్టణ ప్రణాళిక విభాగం, నీటి సరఫరా, వీధి దీపాలు,హారికల్చర్, రెవిన్యూ, యు సి డి, ఇంజినీరింగ్ మొదలగు జీవీఎంసీ విభాగాలకు సంబంధించిన సమస్యలపై ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో నగర ప్రజలు అర్జీల ద్వారా సమస్యలను తెలియపరుచుకోవచ్చుని తెలియచేశారు.

## నేడు డయల్ యువర్ ఏపీఈపీడీసీఎల్ సీఎండి

**- ఏపీఈపీడీసీఎల్ సీఎండి పృథ్వీతేజ్ ఇమ్మడి ఐఏఎస్**




**విశాఖపట్నం, మార్చి 1, మేజర్‌న్యూస్:** ఏపీఈపీడీసీఎల్ పరిధిలోని విద్యుత్ సంబంధిత సమస్యలను మరింత వేగవంతంగా పరిష్కరించే లక్ష్యంతో ప్రతి సోమవారం 'డయల్ యువర్ ఏపీఈపీడీసీఎల్ సీఎండి' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని సంస్థ సీఎండి పృథ్వీతేజ్ ఇమ్మడి పేర్కొన్నారు. సంస్థ పరిధిలోని శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు, తూర్పు గోదావరి, కాకినాడ, డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ, ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాలకు చెందిన విద్యుత్ వినియోగదారులు ఫోన్ నంబరు 8688400499 ద్వారా విద్యుత్ సంబంధిత సమస్యలను తెలియజేయవచ్చని వెల్లడించారు. విశాఖపట్నం ఏపీఈపీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో ఉదయం 10.30 నుంచి 11.30 గంటల వరకు డయల్ యువర్ సీఎండి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యుత్ సంబంధిత సమస్యలను సీఎండి దృష్టికి తీసుకురాదలిచిన వినియోగదారులు విద్యుత్ సర్వీసు నంబరును తమ వద్ద అందుబాటులో ఉంచుకోవాలన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయాలు, హెచ్చుతగ్గులు, కొత్త సర్వీసుల జారీలో జాప్యం, విద్యుత్ సరఫరా పునరుద్ధరణలో జాప్యం, ట్రాన్స్‌ఫార్మర్ల మార్పిడి, రూఫ్ టాప్ సోలార్, తదితర విద్యుత్ సంబంధిత సమస్యలపై ఫిర్యాదులను నేరుగా సీఎండి దృష్టికి తీసుకురావచ్చన్నారు. ఈ అవకాశాన్ని సంస్థ పరిధిలోని 11 జిల్లాల వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని సీఎండి పృథ్వీతేజ్ విజ్ఞప్తి చేసారు.

# 79 వార్డులో రూ.3.91 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**- నగర మేయర్ పీలా శ్రీనివాసరావు**



**విశాఖపట్నం, మార్చి 01, మేజర్‌న్యూస్:** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలో ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా అగనంపూడి జోన్ ,79వార్డులో దేశపాత్రునిపాలెంలో రూ.3.91 కోట్ల అంచనా వ్యయంతో 16 అభివృద్ధి పనులకు నగర మేయర్ పీలా శ్రీనివాసరావు కార్పొరేటర్ రౌతు శ్రీనివాసరావుతో కలిసి శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో ముందుగా పెందుర్తి నియోజకవర్గం శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు హాజరు కావడం జరిగింది అన్నారు. నగరంలో రహదారులు, కాలువలు, పారిశుధ్య సదుపాయాలు మెరుగుపర్చడం ద్వారా ప్రజలకు సౌకర్యవంతమైన జీవన వాతావరణం కల్పించడమే లక్ష్యంగా జీవీఎంసీ పలు అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. అగనంపూడి జోన్ వార్డు–79 లో సీసీ రోడ్లు, సీసీ డ్రైన్లు, కల్వర్టులు మరియు ఇతర మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం మొత్తం 16 పనులు సుమారు రూ.391.52 లక్షల అంచనా వ్యయంతో చేపడుతున్నట్లు తెలిపారు. ఈ పనులు పూర్తయిన తరువాత ఆయా ప్రాంతాల్లో రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపడి ప్రజలకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని మేయర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ అధికారులు, ఇంజినీరింగ్ విభాగ అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మార్చి చివరికల్లా పనులు పూర్తి చేయాలి

**- ఇంజనీరింగ్ వర్క్ లపై క్షేత్రస్థాయి పరిశీలన - ఈఓ జె. వెంకటరావు**



**సింహాచలం, మార్చి 01, మేజర్‌న్యూస్:** శ్రీ వరాహ లక్ష్మీనృసింహ స్వామి వారి వార్షిక చందనోత్సవం (నిజరూప దర్శనం) మహోత్సవాన్ని పురస్కరించుకుని, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా క్షేత్రస్థాయిలో జరుగుతున్న అభివృద్ధి పనులను ఆలయ కార్యనిర్వహణాధికారి జె. వెంకటరావు ఆదివారం క్షుణ్ణంగా పరిశీలించారు. చందనోత్సవానికి సంబంధించిన అన్ని మౌలిక సదుపాయాలు, క్యూలైన్లు మరియు ఇతర నిర్మాణ పనులను ఈ నెల చివరికల్లా పూర్తి చేయాలని ఈఓ ఇంజనీరింగ్ అధికారులను మరియు కాంట్రాక్టర్లను ఆదేశించారు. గత ఫిబ్రవరి నెలలో జరిగిన సమావేశంలో కాంట్రాక్టర్లు ఇచ్చిన హామీ మేరకు పనులు జరుగుతున్నాయా లేదా అని ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరివేక్షించారు. ముఖ్యంగా పనుల క్వాలిటీ (నాణ్యత) విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడవద్దని స్పష్టం చేశారు. ఈ పర్యవేక్షణలో ఈఓతో పాటు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామకృష్ణ, రాంబాబు, డిప్యూటీ ఇంజనీర్ రామరాజు, అసిస్టెంట్ ఇంజనీర్ రవిరాజు తదితరులు పాల్గొన్నారు. ఇంజనీరింగ్ విభాగం నిరంతరం పనులను పర్యవేక్షిస్తూ, సింహాద్రి అప్పన్న నిజరూప దర్శనం కోసం వచ్చే వేలాది మంది భక్తులకు క్యూలైన్లు, మంచినీరు, చలువ పందిళ్లు వంటి సౌకర్యాలు కల్పించడంలో ఎటువంటి జాప్యం జరగకుండా యుద్ధ ప్రాతిపదికన పనులు మార్చి ఆఖరినాటికి పూర్తి చేయాలని కార్యనిర్వహణ అధికారి ఆదేశించారు.

# పెందుర్తి పోలీస్ స్టేషన్‌లో రౌడీషీటర్లకు కౌన్సిలింగ్

**- చట్టానికి లోబడి ఉండాలి పోలీసులు హెచ్చరిక - మార్పే భవిష్యత్తుకు మార్గమని సూచన**



**పెందుర్తి, మేజర్‌న్యూస్:** పెందుర్తి పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. ఈ నేపథ్యంలో ఆదివారం పెందుర్తి పోలీస్ స్టేషన్ లో రౌడీషీటర్ల కు ప్రత్యేక కౌన్సిలింగ్ నిర్వహించారు. సీఐ కె.వి. సతీష్ కుమార్ సూచనల మేరకు, సబ్ ఇన్స్పెక్టర్ పి. లక్ష్మి పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన రౌడీషీటర్లతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారితో స్పష్టంగా మాట్లాడుతూ, వారి ప్రతి కదలికపై పోలీసుల సర్వీలెన్స్ కొనసాగుతోందని తెలిపారు.అసాంఘిక, చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడితే కఠినమైన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. తప్పుడు మార్గంలో నడిస్తే దాని ప్రభావం వారి కుటుంబ సభ్యులపై కూడా పడుతుందని గుర్తుచేశారు.సమాజంలో గౌరవప్రదమైన స్థానం పొందాలంటే మంచి వ్యక్తులుగా మారేందుకు కృషి చేయాలని చెప్పారు.అలాగే, తప్పుదారులు విడిచిపెట్టి సమాజ హితానికి తోడ్పడే విధంగా నడుచుకోవాలని, చట్టానికి లోబడి జీవనాన్ని సద్వినియోగం చేసుకోవాలని సలహా ఇచ్చారు. మంచి భవిష్యత్తు కోసం మార్పు అనివార్యమని ప్రోత్సాహకరమైన మాటలతో వివరించారు. ఈ కౌన్సిలింగ్ కార్యక్రమం ద్వారా శాంతిభద్రతలను మరింత బలోపేతం చేయడమే లక్ష్యమని పోలీసులు తెలిపారు.

## నూకాలమ్మ ఆలయ పనులను పర్యవేక్షించిన జనసేన పార్టీ ఇంచార్జ్ భీమరశెట్టి రామ్కి



**అనకాపల్లి ప్రతినిధి, మార్చి 1, మేజర్‌న్యూస్:** ఉత్తరాంధ్ర ఇలవేల్పు నూకాంబిక అమ్మవారి ఆలయ ప్రారంభోత్సవానికి జరుగుతున్న ఏర్పాట్లను ఆదివారం అనకాపల్లి జనసేన పార్టీ ఇంచార్జ్ భీమరశెట్టి రామ్కి పరిశీలించారు. అనంతరం రామ్కి త్వరలోనే పునః ప్రారంభం కానున్న సర్వాంగ సుందరంగా ముస్తాబవుతున్న అమ్మవారి దేవాలయం పనులను, మరియు అమ్మవారి నూతన దేవాలయ ప్రారంభోత్సవం నకు మరియు కళస ప్రతిష్టకు ఏర్పాట్లును పరిశీలించి వివరాలు ను తెలుసుకున్నారు.ఈ కార్యక్రమానికి ప్రముఖ రాజకీయ నాయకులు విచ్చేయుచున్న సందర్భంగా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ పీలా నాగ శ్రీను , 80 వార్డ్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ జోగి నాయుడు , రాష్ట్ర గవరా కార్పొరేషన్ డైరెక్టర్ విల్లూరు హరి , ధర్మకర్తలు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

